# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
19-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 291
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


కార్తీక మాసం, ఆదివారం, తిథి. షష్టి ఉ.07.23 వరకు, నక్షత్రం: శ్రవణ, సా:10.48 వరకు, వర్జ్యం: ఉ.02.35-04.05 వరకు, దుర్ముహూర్తం: సా.04.06-04.51 వరకు, రాహుకాలం: సా.04.12-05.36 వరకు

ఆర్బీఐ మాజీ గవర్నర్
## కన్నుమూత

2

## పోలీసులు నిర్ణయాత్మక పాత్ర పోషించాలి

పోలీసు అధికారులు టెక్నాలజీ రంగంలో అప్‌డేట్‌గా ఉండాలి

పోలీసు పరిపాలన, శాంతిభద్రతల బాధ్యత ప్రధానంగా రాష్ట్రప్రభుత్వాలపైనే ఉంటుంది

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, నవంబర్ 18 :** నేరస్థులు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్)ను ఉపయోగించడాన్ని, డీప్‌ఫేక్ వీడియోలు, ఫోటోల సమస్యనే రాష్ట్రపతి ..మిగతా 2లో

వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం : సీఎం కేసీఆర్

# రైతులు బాగుండాలే

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన మార్పు రాలే.. ఇంకా పరిణతి రావాలి.. ఎన్నికలంటే అబద్ధాలు, కిరికిరి మాటలు, హత్యాయత్నాలు చాలా దురదృష్టకరం. ఈ పద్ధతి మారాలే.. అమెరికాలాంటి ప్రచార పద్ధతి ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడ్డరు. సాగునీరు దేవుడెరుగు.. తాగునీళ్లకే ఇబ్బంది పడ్డరు.. పాడిపరిశ్రమ పూర్తిగా దెబ్బతిన్నది.. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో.. అయితే కేసీఆర్ శవయాత్ర లేకుంటే తెలంగాణ జైత్ర యాత్ర అని మొదలు పెడితే అందరూ కలిసిర్రు.

-సీఎం కేసీఆర్

నీటి తీర్వా లేదు.. 24 గంటల కరెంటు

లఫంగా మాటలకు మోసపోవద్దు

ధరణితో సమస్యలకు చెల్లుచీటి

కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటే

పాలిచ్చే బర్రె వద్దని దున్నపోతు కొంటామా?

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

**సిద్దిపేట/చేర్యాల, నవంబర్ 18 (మనం ప్రతినిధి):** రైతులు బాగుంటే నలుగురు బాగుపడుతరు.. రైతులు ఆర్థికంగా స్థిరపడితే అందరికి పని దొరుకుతది.. వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని మొదలుపెట్టినం. ఇంకో పదేళ్లలో రైతులు బాగుపడతరు.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన మార్పు రాలే.. ఇంకా పరిణతి రావాలి.. ఎన్నికలంటే అబద్ధాలు, కిరికిరి మాటలు, హత్యాయత్నాలు చాలా దురదృష్టకరం. ఈ పద్ధతి మారాలే.. అమెరికాలాంటి ప్రచార పద్ధతి ఉన్నప్పుడే ..మిగతా 2లో

సకల జనుల సౌభాగ్య
## తెలంగాణ

బీసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని సీఎం చేస్తాం

మహిళలు, నిరుద్యోగులు, రైతులకు మేలు చేకూరేలా పలు హామీలు

పార్టీ కార్యాలయలంలో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా : అమిత్ షా

అధికారం కోసం
## అమలు కానీ హామీలు

వివరాలు.. 2లో

రాహుల్ ప్రధాని కోసం కాంగ్రెస్ అడ్డదారులు

గద్వాల్, నల్లగొండ, వరంగల్ సభల్లో కేంద్ర మంత్రి అమిత్ షా

## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

**హైదరాబాద్, నవంబర్ 18 (మనం న్యూస్):** ఏఐసిసి అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ నేడు తెలంగాణకు రానున్నారు. ఆసిఫాబాద్, ఖాన్‌పూర్‌లలో బహిరంగ సభల్లో ఆమె ప్రసంగించనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉండగా, అగ్ర నాయకుల వరుస పర్యటనలతో తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థులలో జోష్ పెరిగింది. ఇప్పటికే రాహుల్ గాంధీ తుది దశ ఎన్నికల ప్రచారంలో ఒక రౌండ్‌లో భాగంగా వివిధ నియోజకవర్గాల్లో సభలు, సమావేశాలు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం ..మిగతా 2లో

## అభివృద్ధికి ఓటేయండి

నీళ్ల, కరెంటు సమస్య ఉండేది

ఇప్పుడు వాటన్నిటిని అధిగమించాం

రోడ్‌షోలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, నవంబర్ 18 (మనం న్యూస్):** నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 16, 17, 27వ డివిజన్‌లో నిర్వహించిన రోడ్ షోలో పువ్వాడ పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇంత పెద్ద ఎత్తున మనం ర్యాలీని ఇంటింటికి తీసుకుపోతా ఉన్నాం. మీ అందరికీ కూడా నాలుగు మాటలు చెప్పాల్సిన అవసరం ఉంది.. గతంలో 27 డివిజన్ 17వ డివిజన్ కలిసి ఒకటే డివిజన్ శ్రీనివాస నగర్ పెద్దగా ఉండేది... శ్రీనివాస నగర్ 3 టౌన్ ప్రాంతాల్లో వెనుకబడి ఉండే... నేడు ఖమ్మానికి ఒక ఇంటి గ్రేటెడ్‌గా ఉంది. ఈ ప్రాంతం గతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. ఎక్కడ కూడా సిసి రోడ్లు ఉండేవి కాదు, ఎక్కడ కూడా డ్రైన్లు ఉండేవి కావు.. నల్లా కలెక్షన్ ఉండేవి కావు, నీళ్ల సమస్య ఉండేది. కరెంటు సమస్య ఉండేది. ఇప్పుడు వాటన్నిటిని అధిగమించామన్నారు. ఇంటింటికి నల్లా ఇచ్చినం. లో ఓల్టేజ్ సమస్యను అధిగమించినం. కాలువ గట్ల మీద ప్రజలు గుడిసెలేసుకొని నివసిస్తే.. వాళ్ళకి దిక్కు దివాన లేకుండా ఉండేది.. ఇలాంటి శ్రీనివాస్ నగర్‌ని ..మిగతా 2లో

రాష్ట్రాన్ని దోచుకునే వారిని
## ఓడిద్దాం..!

మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి

బూత్ కమిటీల సమావేశానికి హాజరైన మాజీ మంత్రి తుమ్మల

**పెనుబల్లి, నవంబర్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకున్న వారిని గద్దె దించడమే లక్ష్యమని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే పార్టీలను గెలిపించుకోవాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం దమ్మపేటలో, సత్తుపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో పెనుబల్లి మండలంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాత నాయకులతో కలిసి ఐక్యంగా ..మిగతా 2లో

రాజకీయ జన్మనిచ్చింది
## ఎన్‌టీఆర్

అశ్వారావుపేటలో జారె ఆదినారాయణను గెలిపించాలి

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పొంగులేటి

2

## 700 ప్రైవేటు బిల్లులు పెండింగ్‌లో..

**న్యూఢిల్లీ, నవంబర్ 18 :** లోక్‌సభలో 700కు పైగా ప్రైవేటు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని లోక్‌సభ సచివాలయం వెల్లడించింది. ఇప్పుడు పెండింగ్లో ఉన్న బిల్లుల్లో అత్యధికం శిక్షాస్మృతి నిబంధనలు, ఎన్నికల చట్టాలకు సవరణలకు సంబంధించినవి. పలు బిల్లులను 2019 జూన్‌లో సభలో ప్రవేశపెట్టారు. కాగా కొన్నింటిని ఈ ఏడాది ఆగస్టులో వర్షాకాల సమావేశాలలో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఉమ్మడి పౌరస్మృతి, లింగసమానత్వం, క్లైమెట్ మార్పులు, ..మిగతా 2లో



## కాంగ్రెస్ 70కి పైగా స్థానాలు గెలుస్తాం

ప్రజలకిచ్చిన హామీలన్ని 100శాతం అమలు చేస్తాం

నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

3

## ఓటుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పండి

కరీంనగర్ బీజెపి అభ్యర్థి బండి సంజయ్



**కొత్తపల్లి, నవంబర్ 18 (మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కమాన్‌పూర్ గ్రామంలో ప్రచారం చేసిన బండి సంజయ్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తాను నిరంతరం ప్రజల కోసం పోరాడానని, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని చెప్పారు. తాను ప్రజల కోసం కొట్లాడితే, తనకు కేసీఆర్ 74 కేసులు బహుమతిగా ..మిగతా 2లో

## భట్టి విక్రమార్క గెలుపు రాష్ట్రానికి ఎంతో అవసరం

ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు

ముదిగొండలో ప్రచారం

బీఆర్ఎస్‌ను కాళేశ్వరంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం: భట్టి

**ముదిగొండ, నవంబర్ 18 (మనం న్యూస్):** ఈ ఎన్నికల్లో భట్టి విక్రమార్క గెలవడం తెలంగాణకు ఎంతో అవసరమని రాహుల్ గాంధీ తనకు చెప్పడంతో ప్రచారానికి వచ్చానని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు పేర్కొన్నారు. శనివారం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగి పల్లి, కోదండరాంపురం, ముత్తారం, వనం వారి కృష్ణాపురం, కమలాపురం, అయ్యగారి పల్లి, అమ్మపేట, వల్లపురం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు, ..మిగతా 2లో

## కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, నవంబర్ 18 (మనం న్యూస్) :** కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మొద్దని బిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని గుడిబండ తండా నాంచారి మడూరు పెద్ద మంగ్య తండ, టీక్యా తండా, ..మిగతా 3లో

### మంచిమాట

ఒక మనిషి తనకు తాను గొప్పవాడు అనుకోవడం ఎంత తప్పో, తక్కువ వాడు అనుకోవడం కూడా అంతే తప్పు. మొదటిది గర్వానికి, రెండోది పిరికితనానికి దారి తీస్తాయి.

శుభోదయం

## పోలీసులు నిర్ణయాత్మక పాత్ర పోషించాలి

(మొదటిపేజీ తరువాయి)

ద్రౌపది ముర్ము ప్రస్తావిస్తూ, పోలీసు అధికారులు నిరంతరం టెక్నాలజీ రంగంలో అప్‌డేట్‌గా ఉండాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో శనివారం తనను కలిసిన 2022 బ్యాచ్ ఐపిఎస్ ప్రొబేషనర్లనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పోలీసు బలగాలకు సైబర్ నేరాలు, డ్రగ్స్ ముఠాలు, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం లాంటి అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. 'కొత్త టెక్నాలజీ, సోషల్ మీడియా ప్రవేశంతో పరిస్థితులు శరవేగంగా మారిపోతున్నాయి. ప్రత్యుత్పత్తి చేయగల కృత్రిమ మేధను క్రిమినల్స్ ఉపయోగించడం, డీప్ ఫేక్ లాంటి సమస్యలు వెలుగు చూస్తున్నాయి' అని అన్నారు. పోలీసు అధికారులు ఎల్లప్పుడూ టెక్నాలజీ రంగంలో అప్‌డేట్‌గా ఉండాలని, క్రిమిల్స్‌పై పైచేయిగా ఉండాలని ఆమె సూచించారు. పోలీసు పరిపాలన, శాంతిభద్రతల బాధ్యత ప్రధానంగా రాష్ట్రప్రభుత్వాలపైనే ఉంటుందని ముర్ము అన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వాలు నియమించే పోలీసు సిబ్బందికి ఐపిఎస్ అధికారులు తగిన నాయకత్వాన్ని అందించాలని, ఈ విధంగా దేశ పోలీసు వ్యవస్థను సంఘటితంగా ఉంచే బాధ్యత అఖిత భారత పోలీసు సర్వీసుపై ఉందని రాష్ట్రపతి అన్నట్లు రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొంది. అమృత్‌కాల్లో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా చేయాలన్న కృతనిశ్చయాన్ని నెరవేర్చడంలో పోలీసు అధికారులు నిర్ణయాత్మక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కూడా ద్రౌపది ముర్ము అన్నారు.

## సకల జనుల సౌభాగ్య తెలంగాణ

హైదరాబాద్, నవంబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. శనివారం సాయంత్రం బీజేపీ పలు అంశాలతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్లో మేనిఫెస్టోను విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య పేరుతో మేనిఫెస్టోను అమిత్ షా ప్రకటించారు. 'మన మోదీ గ్యారెంటీ.. బీజేపీ భరోసా' పేరుతో కీలక అంశాలను మేనిఫెస్టోలో ప్రకటించారు.

బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ
ధరణికి బదులుగా మీ భూమి యాప్
ప్రజలందరికీ సుపరిపాలన, సమర్థవంతమైన పాలన
వెనుకబడిన వర్గాల సాధికారత, అందరికీ సమానమైన చట్టం వర్తింపు
కూడు-గూడు, అందరికీ ఆహార, నివాస భద్రత
రైతే రాజు అన్నదాతలకు అండలం
విత్తనాల కొనుగోలుకు రూ.2500 ఇన్పుట్ అసిస్టెన్స్
మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
మహిళా రైతుల కోసం మహిళా రైతు కార్పొరేషన్
యువశక్తి-ఉపాధి.. యూపీఎస్సీ తరహాలో గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ
ఈడబ్ల్యూఎస్ కోటాతో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను 6 నెలల్లో భర్తీ చేస్తాం
వైద్య శ్రీలో భాగంగా అర్హత కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.10 లక్షల ఆరోగ్య బీమా
గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ
కేంద్ర పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ
మండల కేంద్రాల్లో నోడల్ స్కూళ్ల ఏర్పాటు
వరికి రూ.3100 మద్దతు ధర
నిజామాబాద్లో టర్మరిక్ సిటీ
ఆడబిడ్డ భరోసా కింద 21 ఏళ్లు వచ్చేనాటికి రూ.2 లక్షలు అందజేత
ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి 4 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ
సింగరేణి ఉద్యోగులకు ఆదాయపన్ను రీయింబర్స్‌మెంట్
అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు
స్వయం సహాయక బృందాలకు 1 శాతం వడ్డీతోనే రుణాలు
రైతులకు ఉచితంగా దేశీ ఆవులు
రైతులకు ఉచితంగా పీఎం పంటల బీమా
వయోవృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ టూర్లు
ఉమ్మడి పౌరస్మృతి కోసం కమిటీ ఏర్పాటు
మేడారం జాతరకు జాతీయ స్థాయిలో గుర్తింపు
నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు
బీఆర్ఎస్ అవినీతిపై విచారణకు కమిటీ
ఎస్సీ వర్గీకరణకు సహకారం
బడ్జెట్ స్కూళ్లకు పన్ను మినహాయింపు
నిజాం ఘుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ
పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు
మేడారం జాతర జాతీయ స్థాయిలో నిర్వహణ

## అధికారం కోసం అమలు కానీ హామీలు

హైదరాబాద్, నవంబర్ 18 (మనం న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి బిజెపి పెద్దల క్యూ కడుతున్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి అమిత్షా మూడు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలపై ధ్వజమెత్తారు. శనివారం ఉదయం 12 గంటల రాష్ట్రానికి వచ్చిన ఆయన నేరుగా గద్వాల్లో నిర్వహించిన సభకు వెళ్లి అక్కడ ముగిసిన తరువాత నల్లగొండ, వరంగల్ జిల్లాల సభకు వెళ్లి ఆయన ప్రసంగిస్తూ ఈసారి ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి అధికారం ఇస్తే ఇప్పటివరకు పాలించిన పార్టీల కంటే తాము మరింత అభివృద్ధి చూపించి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ స్థానంలో నిలబెడుతామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరుతో కొన్ని పార్టీలు రాష్ట్రాన్ని నిలువునా దోచుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. మరోవైపు రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు సోనియా విశ్వ ప్రయత్నాలు చేస్తోందని పదవి కోసం ఎంతకైనా తెగించడానికి సిద్ధమయ్యారని అందుకే అమలుకు సాధ్యం కానీ హామీలను గుప్పిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, మజ్లిస్ రెండు కుటుంబ పార్టీలేనని ఈఎన్నికలో వాటిని మట్టికరిపించాలని కోరారు. మోడీ సుపరిపాలన- కాంగ్రెస్ అవినీతి పాలనకు మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఓబీసీ, ఎస్సీల రిజర్వేషన్లు పెంచుతామని సంచలన హామీ ఇచ్చారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రియాంక గాంధీ ఉత్తర తెలంగాణలోని మరికొన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి ప్రియాంక గాంధీ షెడ్యూల్ ఒక రోజుకు మాత్రమే పరిమితమైంది. ఆ తర్వాత మరోసారి వచ్చే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ ప్రోటోకాల్ విభాగం పేర్కొంది. ప్రియాంక గాంధీ పర్యటన పూర్తికాగానే ఇప్పటికే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సిఎంలుగా ఉన్న లీడర్లు తెలంగాణ పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

# రైతులు బాగుండాలే

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడ్డరు. సాగునీరు దేవుడెరుగు.. తాగునీళ్లకే ఇబ్బంది పడ్డరు.. పాడిపరిశ్రమ పూర్తిగా దెబ్బతిన్నది.. కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో.. అయితే కేసీఆర్ శవయాత్ర లేకుంటే తెలంగాణ జైత్ర యాత్ర అని మొదలు పెడితే అందరూ కలిసిర్రు. తప్పని పరిస్థితుల్లో 33 పార్టీలు తెలంగాణకు సై అంటే తెలంగాణ వచ్చింది తప్ప ఇదెవ్వరియ్యలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారంనాడు జనగామ నియోజకవర్గం చేర్యాలలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఎన్నికలంటే పార్టీకొకరు పోటీ చేస్తరు.. అభ్యర్థి గుణగణాలు చూడాలే.. అంతకుమించి పార్టీల చరిత్ర, నడవడిక అత్యంత అవసరం. తెలివితో ఓటేసినప్పుడే మంచి ప్రభుత్వాలు వస్తాయి. ఓటు వజ్రాయుధం.. విచక్షణతో వినియోగిస్తే తలరాత మారుతుందన్నారు. ఈ పార్టీ చరిత్ర మీ అందరికీ తెలుసు. పుట్టిందే తెలంగాణ రాష్ట్రం కోసం, హక్కుల సాధన కోసం. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో, పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ఏం చేసిందో ఎక్కడికక్కడ చర్చ జరగాలే. నాడు ప్రత్యేకంగా ఉన్న తెలంగాణలో ఓడగొట్టి ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్సే అన్నారు. మలిదశ ఉద్యమంలో తప్పని పరిస్థితుల్లో టీఆర్ఎస్‌తో చేరి కుట్రలు చేసే ప్రయత్నం చేసింది. అయినా ఎక్కడా తలొంచలే.. ఫలితంగా రాష్ట్రం వచ్చిందన్నారు. ఆనాడు బచ్చన్నపేట చెరువు ఎట్లుండే.. మంచినీళ్లు లేకుండే.. ప్రజల గోస చూసి అక్కడే రెండు గంటలు ఏడ్చినా. ఇప్పుడు కాలంతో పని లేదు.. ఎప్పుడూ చెరువు నిండే ఉంటుందన్నారు. నాడు అరిగోస పడ్డ తెలంగాణ గొడగొడ ఏడిస్తే ఎవ్వరు రాలే.. ఉద్యమం కోసం పిడికిలి ఎత్తితే చేయి కలపలే.. నేడు అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ చేసినం.. మంచినీరు, సాగునీటికి కొదువ లేదు. ఈ సమయంలో ఆయా పార్టీలు చెప్పే లఫంగా మాటలకు మోసపోవద్దు.. వాళ్ల మాటలు ఇననికి మనమేమన్నా పిచ్చిగోషిగాళ్లమా..? అన్నారు. కుక్కలు మత్తుగొర్రుతై.. పట్టించుకోవద్దు.. నాడు ఆంధ్రాబాబుల బూట్లు మోసి తెలంగాణ ఉద్యమానికి అడ్డుపడ్డ రైఫిల్‌రెడ్డి కేసీఆర్‌కు పిండం పెడుతా అంటుండు.. మీరే నిర్ణయించండి.. ఎవరికి పిండం పెట్టాలో. ఇప్పుడిప్పుడే ఆకలి, వలసల చావులు బంద్ అయినయ్. కాపోన్ని కాబట్టే, ఎవుసం తెలుసు కాబట్టే రైతుల గోసలు తీరేందుకు అడుగులు వేస్తున్నాం.. నాడు అన్నదాతలు పటాకుల్లా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే పురుగుల మందు తాగి చనిపోయారు. ఓట్ల కోసం లంగ మాటలు చెప్పం.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.2 వేల పెన్షన్ ఇస్తే ముక్కు నేలకు రాస్తా. నీటి తీరువ లేదు.. 24 గంటల నాణ్యమైన కరెంటు, పెట్టుబడి కోసం రైతుబంధు, దురదృష్టవ శాత్తు రైతు చనిపోతే రైతుబీమా అందిస్తున్న ఏకైక సర్కార్ బిఆర్ఎస్సే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాలు పెట్టి చివరి గింజ వరకు ధాన్యం కొంటున్నం..రైతులింకా బాగుపడాలే.. అప్పుడే అందరు మంచిగుంటారు. పంజాబ్‌ను తలదన్నే రీతిలో నేడు పంటలు పండుతున్నాయంటే ఇది కేసీఆర్ ప్రభుత్వ కృషి కాదా..? అని అన్నారు. ఒకనాడు ప్లానింగ్ కమీషన్ రిపోర్ట్‌లో తెలంగాణ అంటే కరువు ప్రాంతమని, వెనుకబాటుకు గురికాబడ్డ ప్రాంతమని, వడ్లు పండవనే పేరుండే.. ఇప్పుడు భూమి మోయలేని పంట పండుతుంది. 24 గంటల కరెంటు ఇక్కడ ఇస్తుంటే ఒకడొచ్చి

మూడు గంటలంటడు.. ఇంకోకడు వచ్చి ఐదు గంటలంటడు.. ధరణితో భూ సమస్యలన్నీ పోయినయ్.. దాన్ని తీసేస్తమంటరు.. ప్రజలు ఆలోచించాలే.. పాలించే బర్రెనమ్మి దున్నపోతును కొనుక్కుంటారా.. అని. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ ఏటా పదివేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నాం. కొత్త జిల్లాకో నవోదయ పాఠశాల ఉండాలని పార్లమెంట్ చట్టంలోనే ఉంటే ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలే. అలాంటిబీజేపికి ఒక్క ఓటు కూడా వేయద్దన్నారు. కేసీఆర్ కాపోడు.. ఎవుసం తెలిసినోడు.. అంతకు మించి జగమొండి.. మోటార్లకు మీటర్లు పెడితే పైసలిస్తమన్నరు. తల తీసినా సరే.. మోటార్లు పెట్టనియ్యలే. రూ.25 వేల కోట్లు ఆపిర్రు.. అయినా మోటార్లకు మీటర్లు పెట్టనియ్య. బిఆర్ఎస్‌ను కాదని ఇంకో పార్టీకి ఓటేస్తే మళ్లీ మొదటికే వస్తది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు.. నాతోనే ఉంటడు. ముత్తిరెడ్డిని మించి మంచి పని చేస్తడని అనిపించుకుంటడు.. భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తీసుకువస్తం, చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తాం.. తపాస్‌పల్లి నుండి పైప్‌లైన్ వేసి కరువు ఇటు వైపు చూడకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల లక్ష్మయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య, రఘోత్తంరెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, రాజలింగం, జమునా శ్రీధర్‌రెడ్డి, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క గెలుపు రాష్ట్రానికి ఎంతో అవసరం

(మొదటిపేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, విజయవాడ సిటీ అధ్యక్షులు నరహ రిశెట్టి నరసింహారావు తదితర ఏపీ కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఖానాపురంలో సంఘీభావం తెలిపారు. అంతా భట్టి విక్రమార్కతో కలిసి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఖానాపురంలో జరిగిన ప్రచార సభలో రుద్రరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా, ప్రజల గొంతుకగా భట్టి విక్రమార్క అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలపై గడగడలాడించారని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విని, వారి సామాజిక స్థితిగతులు తెలుసుకొని రాహుల్ గాంధీకి వివరించగా ప్రకటించినవే ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ మేనిఫెస్టో అని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కావాల్సిన అన్ని అంశాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందు పరచడాని భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన స్పందనే అన్నారు. ఛత్తీస్గడ్ హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రకటించిన హామీలను అమలు చేయించిన ఘనత రాహుల్ గాంధీకే దక్కిందన్నారు. తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, మేనిఫెస్టో అంశాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ అమలు చేయిస్తారని చెప్పారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ నేతృత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో 72 వేల కోట్ల రైతు రుణాలు రద్దు చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని వత్తిడిలు చేసిన గత మూడు పర్యాయలుగా భట్టి విక్రమార్క వెంట ఉన్నందుకు మధిర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గాంధీ, నెహ్రూ కుటుంబానికి సన్నిహితులు, జాతీయస్థాయిలో పలుకుబడి కలిగిన విక్రమార్క రానున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర కానున్నారని వెల్లడించారు. ఉన్నత చదువులు చదువుకొని ప్రజాసేవకే అంకితమై 2007 నుంచి ఇప్పటివరకు మధిరను అభివృద్ధి చేస్తున్న భట్టి విక్రమార్కను గెలిపించుకుంటే నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాబోతుందని, బిఆర్ఎస్ వేధింపులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడవద్దని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు 20 రోజులు కష్టపడితే భట్టి విక్రమార్క మీ పెద్దకొడుకు లాగా ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తారని చెప్పారు.

**బీఆర్ఎస్‌ను కాళేశ్వరంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం: భట్టి**

ప్రజా సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాళేశ్వరంలో ముంచుదాం, దంచుదాం, దించుదామని సునామీల ప్రజల తిరుగుబాటు మొదలైందని, కేసీఆర్ ప్రభుత్వాన్ని దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మధిర నియోజకవర్గం ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు. కాళేశ్వరం మిషన్ భగీరథ పథకాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం 1.60 లక్షల కోట్లు దోపిడీ చేసిందని దుయ్యబట్టారు. ప్రజల సంపదను ప్రజలకు పెంచడానికి ఎన్నికల్లో ప్రజల ప్రభుత్వం తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. మతాల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపికి బిఆర్ఎస్ మద్దతు ఇస్తున్నదన్నారు. పార్లమెంట్లో బీజేపీ ఏ చట్టం తెచ్చిన బిఆర్ఎస్ మద్దతు ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల సంపదను దోచుకుంటున్నాయన్నారు. ప్రధాని మోడీ దేశ సంపదను అక్రమంగా అదానికి కట్టబెట్టిన ఆస్తులను బయటపెట్టిన రాహుల్‌పై ప్రధాని మోడీ కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని 10 సంవత్సరాల నుంచి ముస్లింలను బిఆర్ఎస్ మోసం చేస్తున్నదని విమర్శించారు. దేశంలో ముస్లిం మైనార్టీలకు అండగా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీని ప్రతి రోజు తలుచుకోవాలన్నారు. జనాభా తమాషా ప్రకారం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీసీ సభ్యులను తీసుకొస్తాం జన గణన చేస్తామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఈఎన్నికల్లో ప్రజలు గెలవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం వీస్తున్నదని, ఖమ్మంలో పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలిచి, ఈ జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకమవ్వాలని అన్నారు.

## అభివృద్ధికి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

గతంలో ఎంతో మంది ఇక్కడికి వచ్చి గుడిసేలేసుకొని ఉన్నా కూడా ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంలో ఉండేది..ఇవ్వాళ వాళ్ళందరికి జిఓ 58 ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చినం. వాళ్ళ ఇళ్లకు వాళ్ళనే యజమానులను చేసిన. మొదటిసారి శాసనసభ్యుడు అయినప్పుడు మి అజయన్న పట్టుబట్టి ఒకటే పెద్ద డివిజన్‌కు రూ.11 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిన..గతంలో 11 కోట్లు.. మళ్ళీ దీని తర్వత 2021లో జరిగిన ఎన్నికల్లో ఈ డివిజన్ రెండుగా మారి 17, 27 డివిజన్లు అయినాయి.. 27వ డివిజన్ లో కొందరు స్వార్థం వల్ల పాపారావు ఓడిపోయారు. కార్పొరేటర్లు వేరే పార్టీకి సంబంధించిన వారైనా కూడా నేను అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గకుండా పిడిఎఫ్ రోడ్డు కానీ ఇంటిటికి నల్ల , మంచినీళ్ళు, ప్రధాన రోడ్లు ఇలా విరివిగా అభివృద్ధి చేసిన..నేను అభివృద్ధికి కామకుడిని కాబట్టి నేను 5 సంవత్సరాలు మంత్రిగా ఉన్న కాబట్టి... ఇంతటి అభివృద్ధి చేశా.. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని కాదు.. ఖమ్మం మొత్తాన్ని కూడా మహానగరంగా ప్రణాళికలు చేసి అభివృద్ధి చేయగలిగిన...సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చేసుకుని ముందుకు పోతున్నా...కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఖమ్మంకు కానీ శ్రీనివాస నగర్ వైపుకు కానీ తిరిగి కన్నెత్తి చూడలేదు.. తుమ్మల నాగేశ్వరావు... ఏ పెళ్లిళ్ల లో లేడు. చావులో లేడు. కరోనా సమయంలో లేడు.. వరదలు వచ్చినప్పుడు లేడు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు లేడు. ఇప్పుడు వచ్చి నాకు ఓట్లు కావాలమ్మ అంటున్నాడు. పాలేరులో టికెట్ ఇవ్వలేదు కాబట్టి ఖమ్మంలో టికెట్ ఇవ్వాలంటడు.. సత్తుపల్లిలో ఓడిపోతే ఖమ్మం.. ఖమ్మంలో ఓడిపోతే పాలేరు.. పాలేరులో ఓడిపోతే మళ్ళీ ఖమ్మం వచ్చాడు.. మట్టి పనికయినా ఇంటోడి పోవాలంట.. ఒకసారి ఆలోచన చేయండి. అభివృద్ధి వైపు నిలబడండి. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మీ అజయన్నను గెలిపించాలని కోరారు.

## రాజకీయ జన్మనిచ్చింది ఎన్‌టిఆర్

దమ్మపేట, నవంబర్ 18 (మనం న్యూస్): తనకు రాజకీయ జన్మనిచ్చింది ఎన్‌టిఆర్ అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. శనివారం దమ్మపేటలో జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులు ముఖ్య నేతల సమావేశంలో తుమ్మలతో పాటు మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఆంధ్ర దేశంలో తొలి పామాయిల్ మొక్క నాటిన మహానుభావులు ఎన్టీఆర్ అని, పామాయిల్ సాగుతో ఈ ప్రాంత రైతాంగం పచ్చగా ఉందని అన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరని, తాను పొంగులేటి శత్రువులు కాదని, మేం ఇద్దరం ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌లో మా ఇద్దరి ప్రయాణం జిల్లా అభివృద్ధి కోసమేనన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబం పార్టీలో ఉన్నామన్నారు. ప్రధాని పదవి నే త్యాగం చేసిన చరిత్ర ఒక్క రాహుల్ గాంధీ కే సొంతమన్నారు. విద్వేష రాజకీయంతో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి ఇంటిని ఖాళీ చేయించారని, అవినీతి అరాచక పాలకులకు కాలం చెల్లిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని, అశ్వారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జారె ఆదినారాయణ, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, టిజెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ మాజీ గవర్నర్ కన్నుమూత

### పలువురి సంతాపం

చెన్నై, నవంబర్ 18 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ ఎస్.వెంకటరమణన్ (92) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో శనివారం ఉదయం చెన్నైలో ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. అద్భుతమైన వ్యక్తిత్వం, ప్రజా సేవకుడు, సంక్షోభ సమయాల్లో అపారమైన సహకారాన్ని అందించిన వెంకటరమణన్ మరణం విచారకరం అంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంతాపం వెలిబుచ్చారు. ఆత్మకు శాశ్వత శాంతి కలగాలంటూ ట్వీట్ చేశారు. ఆర్థిక రంగంలో తనదైన ముద్ర వేశారంటూ కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ కూడా తన సంతాపాన్ని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి, ఇంధనానికి కూడా ప్రధాన కృషి చేసారనీ. 60వ దశకం మధ్యలో హరిత విప్లవానికి నాంది పలకడంలో కీలక పాత్ర పోషించిన సి.సుబ్రమణ్యంకు కీలక సహాయకుడిగా పనిచేశారన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా తమకు అనుబంధం ఉంది, చాలా మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి, చాలా నేర్చుకున్నాను అంటూ ఆయన ట్వీట్ చేశారు.

కాగా వెంకటరమణన్ 1931లో తమిళనాడులోని నాగర్ కోయిల్ లో జన్మించారు. తిరువనంతపురంలోని యూనివర్సిటీ కాలేజ్ నుండి భౌతికశాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆ తర్వాత 1953లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్)లో చేరారు. 1968లో, అమెరికా కార్నెగీ మెల్లన్ విశ్వవిద్యాలయం నుంచి మేనేజ్మెంట్లో మరొక మాస్టర్స్ డిగ్రీని చేశారు. 1990-1992 వరకు ఆర్బీఐ 18వ గవర్నర్గా పనిచేశారు.1985 నుండి 1989 వరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక కార్యదర్శిగా పనిచేశారు. ఆర్బీఐ గవర్నర్ బాధ్యతలు చేపట్టక ముందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగానూ వ్యవహరించారు. వెంకటరమణన్కు భార్య, ఇద్దరు కుమార్తెలు (గిరిజా వైద్యనాథన్, తమిళనాడు మాజీ ప్రధాన కార్యదర్శి, సుధా వైద్యనాథన్.) ఉన్నారు.

## 700 ప్రైవేటు బిల్లులు పెండింగ్‌లో..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయం వంటివాటికి సంబంధించి కూడా బిల్లులు సభ పరిశీలనకు వచ్చాయి. సాధారణంగా ప్రైవేటు బిల్లులు ఎప్పుడో కానీ ఓటింగ్ దశకు చేరుకోవు. కాగా వీటిపై చర్చ జరిగిన తరువాత సంబంధిత శాఖల మంత్రి దీనిపై స్పందించడం జరుగుతుంది. బిల్లు ఉపసంహరణను కోరడం జరుగుతుంది.

## ఓటుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)

అందించారన్నారు. ప్రజల కోసం తన కుటుంబాన్ని కూడ

# గులాబీల జెండలమ్మా

## బీజేపి బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకండి

- ఇచ్చిన హామీలు నెరవేర్చని రఘునందన్‌రావు
- భూ నిర్వాసితులకు న్యాయం చేయని బిఆర్ఎస్
- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, నవంబర్ 18, మనం న్యూస్: బూటకపు హామీలతో గెలిచిన బిఆర్ఎస్, బీజేపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, కాన్గల్, లింగంపేట గ్రామాల్లో పాల్గొని మాట్లాడారు. అదనపు టిఎంసి కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ సమయంలో తుక్కాపూర్ గ్రామస్తులకు సబ్‌స్టేషన్ సమీపంలో 250 గజాల స్థలం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాట ఇచ్చి సంతకాలు చేయించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీని అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవర్చని ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. మండలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో సమాధానం ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, పెండింగ్‌లో ఉన్న నిర్వాసితుల పరిహారాలు అందించకుండా తాత్సారం చేస్తున్నారని, మల్లన్న సాగర ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంద కోట్లు ఇచ్చేయండని చెప్పిన సీఎం కేసీఆర్ ఇంత వరకు వారికి న్యాయం చేయలేదని ఎద్దేవా చేశారు. బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీజేపి, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని కోరారు. గడీల పాలన పోవాలని, ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, బిఆర్ఎస్ గెలిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుభరోసా ద్వారా ఉచిత విద్యుత్, రూ .2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు కౌలు రైతులకు రూ. 12 వేలు, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 2500ల చేయూతతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఏటా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల స్వామి, బి. స్వామి, ఎం. స్వామి, ఎస్. కొండల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటాపురం, అమర సింగ్ తండా, దుబ్బ తండ, హరిరాల, కర్కాల గ్రామాలలో గడప గడపకు పల్లె పల్లెకు దయన్న ప్రచారంలో భాగంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో, కళాకారులు పాటలు, డోలు వాయిద్యాలతో ఆనందోత్సవాల మధ్య ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ గత 70 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, కొట్లాడి సాధించిన రాష్ట్రములో కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదరించారన్నారు. రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ, పండించిన ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు, వృదాప్య, వితంతు, వికలాంగులు, బీడీ కార్మికుల, చేనేత కార్మికుల పెన్షన్లను అందించి పేద ప్రజలను ఆదుకున్న మంచి మనసున్న కేసీఆర్ అని అన్నారు. అంతేకాకుండా తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలలో గతంలో పట్టించుకున్న నాధుడే లేడని ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్లు సైడ్ కాలువలు సెంటర్ లైటింగ్ చేపట్టామన్నారు. పాలకుర్తి నియోజకవర్గం గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రస్తుతం అన్ని గ్రామాలను అభివృద్ధి పదములో నడుపుతున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిషన్ కాకతీయ మిషన్, భగీరథ ,కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీము ముబారక్, తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేశామని అన్నారు. నా సొంత డబ్బులతో మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇప్పించి కుట్టు మిషన్ అందజేశానని వారికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నానని అన్నారు. యువత డ్రైవింగ్ లైసెన్స్ లేక ఇబ్బందులకు పడుతున్నారని వారికి కూడా డ్రైవింగ్ లైసెన్స్ నా సొంత ఖర్చులతో ఇచ్చాను అన్నారు. కరోనా సమయములో ప్రజలకు ఇంటింటికి నిత్యవసర సరుకులను అందజేశానని అలాగే ఆనందయ్య మందు మరియు కరోనా 200 మందికి రెమిడీషన్ అందజేసి వారిని కాపాడుకున్నానన్నారు. కాంగ్రెస్ పరిపాలన చేసే రాష్ట్రంలో పెన్షన్ 600 ఇస్తున్నారని, కరెంటు ఐదు గంటలే ఇస్తున్నారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు అందిస్తున్నామన్నారు. ఇన్ని మంచి పనులు చేసే దయన్న కావాలానా, వచ్చిపోయే వ్యక్తి కావాలనా అనే ప్రజలను అడిగారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న నన్ను మీరందరూ ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి దయాకర్ అన్నారు. నన్ను గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గాని అన్ని విధములుగా అభివృద్ధి చేసి రాష్ట్రములోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ సోమేశ్వరరావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

- లక్షన్నర మెజార్టీ ఇవ్వాలంటూ ప్రచారం
- ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటికి

సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్: ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఉదయం ఇంటింటికి తిరుగుతూ గడపగడపను తడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో డప్పు చప్పుళ్లు, డిజే పాటలు, గులాబీ జెండాలతో ప్రజలందరూ పాల్గొనడంతో బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపునిస్తుంది. హరీష్‌రావు చేసిన అభివృద్ధి, పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొందడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేకుండా పోయింది. వార్ వన్‌సైడ్ అయినప్పటికీ బంపర్ మెజార్టీయే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారంలో జోరును పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి మంచి చెడులను, బాగోగులను తెలుసుకుంటూ వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం పట్టణంలోని 02, 25, 26, 40, 42 వార్డులలో ప్రచారాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అధ్యక్షతన కొనసాగించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి పథాన ముందుకు సాగుతుందని కుటుంబంలోని ఇంటి పెద్దగా హరీష్‌రావు ముందుండి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడని, సిద్దిపేటను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపాడన్నారు. ప్రచారంలో హరీష్‌రావు పాటలకు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలతో కలిసి రాజనర్సు చిందేసి ఉత్సాహం నింపారు. ప్రచారానికి ముందుగా 26వ వార్డులోని అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరాలయంలో హరీష్‌రావు భారీ మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేటలో ప్రముఖ వైద్యులు డా. రమాదేవి, రాంచందర్‌రావు దంపతులను డా. చంద్రారెడ్డిని కలిసి సిద్దిపేట అభివృద్ధిపై ప్రచురించిన పుస్తకాలను, కరపత్రాలను అందించి ఓటు వేయాలని కోరారు. రెండవ వార్డులోని హనుమాన్ నగర్‌లో ఎంబిసి కులాల్లో ఒకటైన మొండి బండ కుల సంఘం, 40వ వార్డులో ధీకొండ మైసమ్మ పద్మశాలి సంఘం, సిద్దుల కులసంఘం సభ్యులు తమ ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు గుండ్ల యోగేశ్వర్, కెమ్మసారం ప్రవీణ్, తాడూరి సాయీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప ప్రభాకర్, గుండు రవితేజ, డా. సతీష్, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు కర్ణం రమేష్, పట్టణ కుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, సిద్దుల కుల సంఘం అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట రూరల్‌లో

ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధులను చేసి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసే నాయకుడైన హరీష్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని సుడా చైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. బుస్సాపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటును హక్కును వినియోగించుకొని 1 లక్ష 50 వేల మెజార్టీని హరీషన్నకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సదాశివరెడ్డి, ఎంపిపి శ్రీదేవి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి ఎర్ర యాదయ్య, ఎంపిటిసి ఎర్ర ఎల్లం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నారాయణరావుపేట మండలంలో

ఎన్నికలు రాగానే కొత్తకొత్త నాయకులు కనిపిస్తారని, ప్రజలు అందరినీ గమనించి మీ వెంట ఉండి అభివృద్ధి చేసే నాయకుడు మంత్రి హరీష్‌రావుకు ఓటేయాలని నారాయణరావుపేట ఎంపిపి బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోనయ్యగారి ఎల్లయ్యలు అన్నారు. నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవని, బీజేపికి ఓట్లు వేస్తే మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయమన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఆంజనేయులు, వైస్ ఎంపిపి సంతోష్‌కుమార్, సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్‌వి మాటలు తప్ప చేతల్లేవు
- తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలే
- క్వాటర్ సీసాల మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదు
- దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు

దౌల్తాబాద్, నవంబర్ 18, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపితోనే సాధ్యమవుతుందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి, దీపాయంపల్లి, శేర్‌పల్లి, బందారం, నర్సంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కేసీఆర్‌కు మద్యంపై ఉన్న ధ్యాస యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో లేదన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గత తొమ్మిదేళ్లలో దుబ్బాక నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో తెలియజేయాలన్నారు. గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం నిదులు మంజూరు చేయడంతోనే గ్రామాల్లో నూతన ఒరవడి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిదులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సరికాదన్నారు. తాను గెలిచిన మూడేళ్లలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసి మళ్లీ మీ ముందుకు రావడం జరిగిందని, తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రేషన్ కార్డులు ఇవ్వని కేసీఆర్ సన్న బియ్యం ఇస్తానంటూ మాయమాటలు చెబుతున్నాడని, మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం ఎవరికి ఇవ్వలేదు కానీ ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపారని, దళితుల చిరకాల వాంఛను నెరవేర్చబోతున్నారని పేర్కొన్నారు. పేదలకు ఇచ్చే ఆసరా పింఛన్‌లు ఇవ్వడం ఇవ్వడం చేతకాదు కానీ మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 5 వేలు పెంచుతామని తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు బీజేపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచం స్వామి, కొత్త సురేందర్ రెడ్డి, లావణ్య నరసింహారెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, బీజేపి సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలు, రామస్వామి గౌడ్, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, నరసింహారెడ్డి, ముత్యాల శ్రీనివాస్, ప్రసాద్‌రావు, రంజిత్ గౌడ్, బూత్ అధ్య క్షులు రమేష్ గౌడ్, రమేష్, ప్రవీణ్, గణేష్, మల్లేశం, గణేష్‌తోపాటు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 70కి పైగా స్థానాలు గెలుస్తాం

హుజూర్‌నగర్, నవంబర్ 18, (మనం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 70కి పైగా స్థానాల్లో గెలిచి అదికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గొట్టే వెంకటరామయ్య తన అనుచరులు, వివి .ద పార్టీలకు చెందిన కుటుంబాలు శనివారం ఎంపీ ఉత్తమ్‌కు మార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారం దరికి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ హయాంలో జరి గింది ఏమి లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం యాదవ్‌లను గొర్రెల పంపీణీ పథకం పేరుతో మోసం చేసిందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రవైట్ భూములు, లే ఆవుట్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని, గంజాయి దందా విచ్చలవిడిగా చేపడుతున్నారని వీటిపై ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అగడాలకు ప్రజలు వచ్చే ఎన్నికలలో అడ్డకట్ట వేస్తారని కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్ ముఖ్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఈడుపుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వెలిదండ సరితవీరారెడ్డి, వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్యయాదవ్, కోడి ఉపేందర్, పాశం రామరాజు, యడ్ల విజయ్, కోలపూడి యోహాన్, ఎంఏ. మజీద్, పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి

- ప్రతిపక్షాలకు ఓటేస్తే మురిగిపోతాయి
- ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక, నవంబర్ 18, మనం న్యూస్ః ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఎన్నడూ కనబడకుండా ఎన్నికల సమయంలో కనబడు నాయకులకు ఓటు వేస్తే మురిగిపోతాయని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేసీఆర్‌కు మద్దతుగా శనివారం మండలంలోని కొండపాక, తిమ్మారెడ్డిపల్లి, రవీంద్రనగర్, వెలికట్ట, జప్తినాచారం, దమ్మక్కపల్లి, దుద్దెడ గ్రామాల్లో బిఆర్ఎస్ రోడ్ షో నిర్వమించారు. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్‌లతో కలిసి ప్రతాప్‌రెడ్డి రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపాడన్నారు. గ్రామాలు పట్టణాలుగా మారాయని తెలిపారు. కేసీఆర్‌కు ఈసారి భారీ మెజార్టీ ఇచ్చి మూడోసారి ముచ్చటగా సీఎంగా చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లబొల్లి మాటలు చెబుతూ వస్తున్న నాయకులను నమ్మకూడదన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మహదేవ్, జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయి బాబా, తెరాస మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, రైతు బంధుకో ఆర్డినేటర్ దుర్గయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు తదితరులు ఉన్నారు.


**ANNEXURE 43**
**(CHAPTER 3, PARA 3.8) FORMATS C-1 TO C-3**
**FORMAT C-1**
(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases
(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: Matta Ragamayee, W/o. Dayand Vijay Kumar, H.No. 6-2, Venkateswara Talkies Road, Sathupalli, Sathupalli Mandal, Khammam District
Name of the political party: Indian National Congress Party
(Independent candidates should write "Independent" here)
Name of Election: Member of Legislative Assembly
*Name of Constituency: Sathupally-116
I, Matta Ragamayee (Name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| | Pending criminal cases | | | Details about cases on conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of court | Case No. and status of case | Section (s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & Date (s) of order (s) | Description of offence (s) & punishment imposed |
| 1 | Principal judicial magistrate of first class at Sathupalli | CC No. 528/2022 for examination of accused | u/sec. 28 and 22 (3) of Drugs and Cosmetic Act 1940 allegation of cooperating and encouraging accused No.1 & 2 for separating plasma from human blood without having valid license | Not applicable | Not applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

# ధర్మారెడ్డి పాలనలో అధర్మం నాలుగు పాదాల మీద నడుస్తుంది

- కాంట్రాక్టర్‌గా అవతారమెత్తి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాడు
- ధర్మారెడ్డికి దళితులు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అంటే చులకన భావం
- దళిత, గిరిజన అధికారులు పని చేయరాని దద్దమ్మలు అని మాట్లాడిన విషయం మనందరికీ గుర్తు లేదా ?
- మన జాతిని, మన బిడ్డలను అవమానించిన ధర్మారెడ్డికి మళ్లీ ఓటేద్దామా ?
- తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చాయా ?
- ఎన్నికల ప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి

హనుమకొండ ఆత్మకూరు, నవంబరన 18, (మనం న్యూస్): కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్రకు ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన వస్తోంది. ఆత్మకూరు మండలం మల్లక్కపేట, కొత్తగట్టు, గుడెప్పాడు, చౌల్లపల్లి మీదుగా ప్రచార యాత్ర సాగింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డికి దళితులు బడుగు బలహీన వర్గాలంటే చులకన భావం ఉందని, ఎస్సీ, ఎస్టీ లు దద్దమ్మలు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు దళిత, గిరిజన సంఘాలన్నీ ధర్నాలు, రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చేసిన విషయాన్ని మర్చిపోదామా అని అడిగారు. పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళిత, గిరిజన అవ్వలు, అక్కలు, సోదరులు ఆలోచించాలని కోరారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తుంటే రాముడు, సీతాదేవి ఆంజనేయస్వామి అంటే అభిమానం ఉన్న భక్తులు విరాళాలు ఇచ్చారు. దాన్ని కూడా ధర్మారెడ్డి వివాదం చేశాడని మండిపడ్డారు. రామమందిర నిర్మాణానికి సేకరించిన విరాళాలకు లెక్కలు చెప్పాలని డిమాండ్ చేసిన దుర్మార్గుడు ధర్మారెడ్డి అన్నారు. విరాళాలను హిందూ సంఘాలు దోచుకుంటున్నాయని మాట్లాడిన నీతిలేని మనిషి ధర్మారెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. ఇలాంటి పద్ధతి, పాడు లేని వ్యక్తికి ఓటేస్తారా ఒకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేశారు. ఓట్లకు డబ్బులు పంచి మద్యం తాగించి గెలవాలని ధర్మారెడ్డి అనుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలే తప్ప, కెసిఆర్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ సక్రమంగా జరగలేదని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్డున పడ్డారని పిల్లల భవిష్యత్తు ఆగమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక ప్రలోభాలకు లొంగిపోయి మీ పిల్లల భవిష్యత్తును ఆగం చేసుకుంటారా అని ప్రశ్నించారు. ఉన్న ఉద్యోగులకైనా నెల నెల సరిగ్గా జీతాలు వస్తున్నాయా అని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక, ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక గోస పడుతుంటే మళ్ళీ కేసీఆర్‌కు ఓటు వేస్తారా ప్రజలారా ఆలోచించండి అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.

## కొమ్మూరి సతీమణి ఇంటింటా ప్రచారం

బచ్చన్నపేట, నవంబర్ 18, (మనం న్యూస్): శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి అరుణ రెడ్డి చౌరస్తా నుండి దాదాపు మూడు, నాలుగు వార్డులు ఇంటింటికి గడపగడపకు లోకల్ కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి విస్తత ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు ఉచిత పథకాలు మహిళలకు, యువతి యువతులకు, వద్దులకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలను తెలియజేయడం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ, నల్లగొని పుష్ప బాలకష్ణ ఎంపీటీసీ మండల కన్వీనర్ అలువాల రాధా ఎల్లయ్య మరియు మహిళా మండలి అధ్యక్షురాలు వేణు వందన, బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్వాల రమేష్ మండల కోశాధికారి దేవరకొండ రమేష్, ఫస్ట్ వార్డ్ మెంబర్ గోలి బుచ్చిరాజు, ఎండి గౌస్, దిడిగే రమేష్, రాగీరు సత్యనారాయణ,కవ్వం రాజిరెడ్డి, కంటెం కరుణాకర్, రామ్మోహన్ రెడ్డి, మోహిన్ రెడ్డి, సందెల రాములు, మిలాపురం సిద్ధులు, గంధమాల కిష్టయ్య, అవధూత శ్రీనివాస్, గంధమాల జంపయ్య, బావండ్ల పెళ్లి అంజయ్య, పంది పెళ్లి నర్సిరెడ్డి మరియు సీనియర్ నాయకులు, మహిళల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు

## భీమదేవరపల్లి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

- యువనేత ఇంద్రనీల్ ఆధ్వర్యంలో చేరిన 500 మంది యువకులు

భీమదేవరపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్): బిఆర్ఎస్ యువనేత, రాష్ట్ర నాయకులు ఇంద్రనీల్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల వివిధ గ్రామాల నుండి 500 యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఇంద్రనీల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తెలంగాణలో కేసిఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, 2023 బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అంశాలకు ఆకర్షితులమై అలాగే రెండు పర్యాయాలు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేశారని తాగునీరు, సాగునీరు, విద్యా వైద్య రంగాలలో గణనీయంగా అభివద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసారని మూడోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయనకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, జడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ అనిత రమేష్, ఎంపీటీసీలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గుడికందుల రాజు, నవాబ్ పాషా, శనిగరం సదానందం, గుడి కందుల పూర్ణచందర్ మొదలవారు ఉన్నారు

## ములుగు ప్రాంతంలో సీతక్కతో కలిసి ప్రచారం చేసిన భవానీ రెడ్డి

ములుగు, నవంబర్ 18, (మనం న్యూస్): ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి అనసూర్య (సీతక్క) తో కలిసి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి శనివారం ప్రాంత లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్.. ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర

లింగాల ఘన్‌పూర్, నవంబర్ 18, (మనం న్యూస్) : లింగాల ఘనపూర్ మండల పరిధిలోని మందోనీ గూడెంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర శనివారం పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ మాకు సరైన రోడ్డు మార్గాలు గాని తాగునీరు కానీ ఇండ్లు గాని ఇలాంటి లేవు గ్రామపంచాయతీ మారడం వల్ల మా బతుకులు మారలేదని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కేసీఆర్ కొత్తగా జిల్లాలు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి కనీసం ఆ గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కలిగించలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రతి గ్రామానికి కావలసినటువంటి విద్యా వైద్యం రవాణా సౌకర్యాలు లాంటివి కలిపించలేనటువంటి దుర్మార్గమైన పాలన ఈ కేసీఆర్ పాలన 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పుకుంటూ వచ్చిన డబుల్ బెడ్రూం కట్టిస్తా మొదట మేమే కట్టిస్తామని చెప్పి ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత కేటీఆర్ ఐదు లక్షలు ఇస్తామని చెప్పి మరుసటి సంవత్సరం ఆర్థిక మంత్రి హరీష్ రావు కేవలం 3 లక్షల ఇస్తానని మాయమాటలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ సంవత్సరాలు గడిపారే తప్ప ఒక్క ఇల్లైనా కూడా కట్టలైనటువంటి పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది కావున డబుల్ బెడ్ ఇండ్లు వచ్చిన వాళ్ళందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి డబుల్ బెడ్రూంలు రానటువంటి వాళ్ళు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి దళిత బంధు వచ్చిన వాళ్ళందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటేయండి దళిత బంధు రానటువంటి వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు

## సింగపురం ఇందిర గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

- ఆరు గ్యారంటీలే పార్టీకి అండ
- నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్

రఘునాథపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్): స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను అనునిత్యం మోసం చేస్తూ కుటుంబ పాలనకు తెరలేపిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి సాగనంపాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, అదే విధంగా సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.

మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ప్రతి నెల రూ. 2,500, రూ.500 0 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,

రైతు భరోసా పథకం క్రింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకురూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000,

వరి పంటకు రూ.500 బోనస్,

గహ జ్యోతి పథకం క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,

ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,

యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్,

చేయూత పథకం క్రింద నెలవారీ పింఛను రూ.4,000,

రాజీవ్ ఆరోగ్య భీమా రూ. 10 లక్షల అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పేర్ని ఉష రవి, మినుముల వెంకట్ రెడ్డి, గాదే మహేందర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, శ్రీనివాస్, కడారి రవి, పోశాల శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్పూర్ మండల కేంద్రంలో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం

చిల్పూర్, నవంబరు 18, (మనం న్యూస్): చిల్పూర్ మండల కేంద్రంలో ఎంపీపీ బొమ్మశెట్టి సరిత బాలరాజు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 20 న జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని చిల్పూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని చిన్నపిల్లల గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు చిల్పూర్ మండల కేంద్రంలో పాటు చిన్న పెండ్యాల, రాజవరం, మల్కాపూర్, తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని, సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. అనంతరం ఎంపీపీ సరితా బాలరాజు మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగాలని బూతు కమిటీల కన్వీనర్లకు ఎంపీపీ సూచించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 20 న నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం కుమార్, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, తాళ్లపల్లి ఎర్రోళ్ల రాజకుమార్, బాలమల్లు సారయ్య, తాళ్లపల్లి సమ్మయ్య, పెరెట్ల రాజకుమార్, గజ్జల దామోదర్, పేరాల గట్టయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి

పాలకుర్తి నవంబర్ 18, (మనం న్యూస్): దేవరపుల మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి శనివారం తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సహకరించిన వారందరిని కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు.

## జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

- బిజేపి పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిన 50 మంది పార్టీ శ్రేణులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్

వరంగల్ టౌన్, నవంబర్ 18, (మనం న్యూస్): గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రొట్టె బండ కి చెందిన బీజేపీ మహిళ నాయకురాలు వల్లేపు రేణుక తోపాటు 50 మంది శనివారం బీజేపీ పార్టీ నుండి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసిఆర్ 2023 మాని ఫెస్టోకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివద్ధి చేస్తున్నాం బిఆర్ ఎస్ పార్టీని ప్రజల ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో హర్ష, స్వరూప, పద్మావతి, ఉమ, రమ్య, కుసుమ, సమ్మక్క, రజిని, పూజ, సాగర్, సంపత్, నర్సమ్మ, లత, వెంకటమ్మ, సాయి తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివి జన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలువాలి

- విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస్ రావు

హనుమకొండ, నవంబర్ 18, (మనం న్యూస్): హనుమకొండ విశాల్ భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ తో పాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడతూ సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి బిఆర్ఎస్, బిజెపికి వ్యతిరేకంగా కలిసి పోరాటం చేస్తున్నాం, దేశ వ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి, తెలంగాణ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలువాలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో వరంగల్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేసాం. ఆనాటి ఉద్యమకారులు కనుమరుగైనారు, తెలంగాణ ఉద్యమంలో లేని నాయకులకు మంత్రి పదవులు పొందారు, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయింది, మెడిగడ్డ కుంగిపోయింది. అవినీతి పెరిగిపోయింది తెలంగాణ రాష్ట్రం 5 లక్షల కోట్ల అప్పు కు చేరింది, 610 జీఓ కోసం కొట్లాడినం, రైతుబంధు వ్యవసాయం చేసేవారుకి అందాలి భూ స్వాములకు కాదు ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులు నష్ట పోయారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యడు. నాయిని రాజేందర్ రెడ్డి అనేక సేవలు చేసాడు, ప్రజాల మనిషి సీపీఐ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జి వరంగల్ వెస్ట్ సంజయ్ జాగిర్దార్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, టిపిసిసి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహీమున్నిసా బేగం, తక్కలపల్లి శ్రీనివాస్ రావు, బిక్షపతి, రవీందర్, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## మతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

పాలకుర్తి, నవంబర్ 18, (మనం న్యూస్): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన ముద్రకొళ్ళ పిచ్చమ్మ కుటుంబాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు శనివారం పరామర్శించారు.

## నాయిని రాజేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు

హనుమకొండ, నవంబర్ 18, (మనం న్యూస్): వికలాంగుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చినందుకు నాయిని రాజేందర్ రెడ్డి కి వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. హనుమకొండ లోని విశాల్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు బోట్ల సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, 2016 వికలాంగుల చట్టం పకడ్బందీగా అమలు, వికలాంగులకు బస్సు ఫ్రీ, మరిన్ని అంశాలు చేర్చినందుకు వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు ధన్యావాదాలు తెలిపి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బిజెపిలు దొందు దొందే

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో విఫలం
- 1000 కోట్లతో అభివృద్ధి చేస్తానంటే వద్దన్నమా...?
- హుజురాబాద్‌కు ఈటెల చేసింది ఏమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

హుజురాబాద్, నవంబర్ 18, (మనం న్యూస్): టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు దొందు దొందేనని, టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని, బిజెపికి వేస్తే టిఆర్ఎస్ కు ఓటు వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట, వెంకట్రావుపల్లి, సిర్సపల్లి, రాంపూర్, జూపాక, బోత్తలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు. టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే వ్యా సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటెల రాజేందర్ ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్‌కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్న హుజురాబాద్ కు చేయలేదని, కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి ఓటు వేస్తే టిఆర్ఎస్ కు వేసినట్లేనని, టిఆర్ఎస్ కు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ లో రౌడీయిజం పెరిగిపోయిందని అన్నారు. వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వ్యాపారులకు స్వేచ్ఛ ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వ్యాపారాలను అభివృద్ధి చేయడంతో పాటు పరిశ్రమలను తీసుకువచ్చి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. వ్యాపారులెవరు అధైర్య పడవద్దని హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధి తోపాటు హుజూరాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జూపాక గ్రామంలో వార్డ్ మెంబర్లు తాళ్లపల్లి. రాజేందర్ పంజాల సురేందర్ . తాళ్లపల్లి ఎల్లయ్య. మునిగాల కరుణ ఆనందం. బోనగిరి కవిత రమేష్. బొత్తలపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ సర్పంచ్ సుంకరి స్వరూప చొక్కారెడ్డి లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్. పిసిసి నెంబర్ పత్తి కృష్ణారెడ్డి. సీనియర్ నాయకులు తిప్పారపు సంపత్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్. మండల అధ్యక్షురాలు లావణ్య తోపాటు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్‌కు ఓటమి భయం పట్టుకుంది

- సోషల్ మీడియా వేదికగా నాపై విష ప్రచారం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 18, (మనం న్యూస్): రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు ఓటమి పట్టుకుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భయంతో ఆంధ్రా ప్రాంత తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా తనపై విషం కక్కుతున్నాడని ఆరోపించారు. గతంలో ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థులు పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా,హుందాగా ప్రచారం చేసుకొనేవారని, తాము గెలిస్తే చేయనున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేవారన్నారు. కాని నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న మక్కాన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని టిడిపి యువజన నాయకుడు నాగశ్రావణ్ కిలారు సంస్థ పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ ద్వారా జిడికే డిజరవ్స్ బెటర్ పేరిట ఫేస్ బుక్ వాల్‌పై మార్ఫింగ్ చేసిన తన పోటోలను నీచమైన కామెంట్స్, పాటలతో పోస్ట్ చేయిస్తున్నాడని ఆరోపించారు. వారికి మక్కాన్ సింగ్ ఐడి, మెయిల్ తో పేమెంట్ పంపిస్తున్నారన్నారు. న్యూస్ ఏజెన్సీ ద్వారా ఎవరైనా తనకు సంబంధించిన ప్రచారం చేసుకోవచ్చుగానీ, ఆ ఫేస్ బుక్ వాల్ పై ఆయన ఫోటోలు, మేనిఫెస్టోకన్నా మార్ఫింగ్ చేసిన తన ఫోటోలు, నీచమైన కామెంట్లను మాత్రమే పోస్ట్ చేస్తున్నారన్నారు. వాటిని కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ తన అనుచరులతో షేర్ చేయిస్తూ నిరాధార ఆరోపణలతో.. ఉద్యమకారుడినైన తన క్యారెక్టర్‌పై బురదజల్లి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాడన్నారు. మాస్క్ లు ధరించిన కొందరు ప్రాంతేతరులు, గుర్తు తెలియని దుండగులు చౌరస్తాలో, రద్దీ ప్రాంతాలలో, తనపై దుష్ప్రచారం చేసే ఇతర ప్రాంతాలలో ముద్రించిన కరపత్రాలు పంచడం, ఫ్లెక్సీలు కట్టడం చేశారన్నారు. తమ కార్యకర్తలు వారిని గుర్తించేలోగా పారిపోయారన్నారు. వాటికి సంబధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని, ఈ విషయాలన్నీ ఆర్వో కు ఫిర్యాదు చేస్తామన్నారు. రాజకీయ నాయకుడంటే ప్రజల మనసులు గెలవాలి, ప్రజల అభిమానం పొందాలి, మెప్పు పొందిగెలవాలని అన్నారు.అంతేగానీ నిరాధార ఆరోపణలతో దుర్మార్గమైన కుట్రలకు పాల్పడడం అనైతికమని, అలాంటి వారు దేనికైనా తెగిస్తారని, తాము గెలవడం కోసం ఇంకా ఎలాంటి నీచానికి పాల్పడుతారోనని ఆందోళన వ్యక్తం చేసారు. శాంతియుతమైన ఈ ప్రాంతంలో చిచ్చు పెట్టే కుట్రల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. ప్రతి ఇంటికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన ప్రజారంజక మేనిఫెస్టో, తాను చేసిన అభివృద్ధి పనులే తనను భారీ మెజారిటీతో మరోమారు గెలిపించబోతున్నాయన్నారు. అనంతరం బిజేపి జిల్లా నాయకులు రాచకోండ కోటేశ్వర్, నర్సింగ్ లు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు పిటి స్వామి, కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్, తానిపర్తి గోపాల్ రావు, నడిపెల్లి మురళీధర్ రావు, చెరుకు బుచ్చిరెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, అచ్చవేణు, జక్కుల తిరుపతి,సింహాచల రత్నాకర్, చల్లగురుగుల మొగిలి, నారాయణదాసు మారుతి,సమ్మెట స్వప్న, రఫిక్, బెంద్రే నాగభూషణ్ గౌడ్, దాసరి ఎల్లయ్య, ముల్కల గోవర్ధన్ శాస్త్రి, సట్టు శ్రీనివాస్, కంది చంద్రయ్య, బిక్కినేని నర్సింగరావు, గాదం నందు, రమ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔర్ ఏక్ దక్కా.. బిఆర్ఎస్ పక్కా

- సభను విజయవంతం చేయాలి- జివిఆర్ పిలుపు

తిమ్మాపూర్, నవంబర్ 18, (మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ రథసారథికల్వకుంట్ల చంద్రశేఖర రావు పాల్గొననున్న ప్రజా ఆశీర్వాద సభను ఈ నెల 20న సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉ. 10 గం.లకు నిర్వహించే సభకు మానకొండూరు నియోజక వర్గం లోని ఆయా మండల, గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో పాటు మహిళలు యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో మీడియా ప్రతినిధి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అధ్యక్షతన శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు విచ్చేయనున్నారు. ఈ సభలో సీఎం కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి పనులతో పాటు చేపట్టబోయే అభివృద్ధి పనులు, నూతన సంక్షేమ పథకాలతో కూడిన వరాల జల్లులు, నూతన మేనిఫెస్టోకు సంబంధించి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల సమక్షంలో వెల్లడించనున్నారు. ఈ ప్రజా ఆశీర్వాద సభకు దాదాపు 50 వేల మంది పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొననున్నట్లు తెలిపారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా వెనుకబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, పట్టణ, గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృ ద్ధిలో ఎంతో పురోగతి సాధించామని, అన్ని రంగా లలో అభివృద్ధి సాధించి నేడు దేశంలోనే నెం. వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మన సీఎం కేసీఆర్ ది అని పేర్కొన్నారు. రెండు సార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యే గా రసమయి బాలకిషన్‌ను గెలిపించి అన్ని రంగాల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. నియోజక వర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి...కాంగ్రెస్, బిజెపి పార్టీలో మాయ మాటలను నమ్మి మోసపోతే మళ్లీ గోసపడతామని, అభివృద్ధి కుంటుపడి మళ్లీ అంధకారం అవుతుందని పేర్కొన్నారు. 'ఔర్ ఏక్ దక్కా ..సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా రసమయి పక్కా.. అను నినాదంతో 3వ సారి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఓలు ఓటర్ స్లిప్‌లను బాధ్యతాయుతంగా పంపిణీ చేయాలి

- తహశీల్దార్ రాఘవేంద్ర రావు

లక్షెట్టిపేట్, నవంబర్18, (మనం న్యూస్): బీ ఎల్ ఓ లు ఓటర్ స్లిప్ లను బాధ్యతయుతంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ రాఘవేంద్ర రావు ఆదేశించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ రాఘవేంద్ర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబూత్ స్థాయి అధికారులు అందరూ కూడా ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ లను పంపిణీ చేయాలన్నారు.ఈ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ లో ఓటరు కు సంబంధించిన వివరాలు అన్ని ఉంటాయని వివరించారు.వివరాలతో పాటు పోలింగ్ తేదీ, సమయం కూడా ముద్రించి ఉంటాయని ఓటర్లకు క్షుణ్ణంగా వివరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఓటరు కు ఈ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లీప్ లను అందజేసి, ప్రతి ఓటరు సంతకంను బీ ఎల్ ఓ లు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని స్లిపులు ఒక్కరికే ఇవ్వకుండా ఎవరి స్లిప్ లను వారికే ఇవ్వడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.ఓటర్లు కూడా అందరూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ లను పరిశీలించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సకాలంలో ఓటింగ్ కు హాజరై, తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ ఐ సమ్మక్క, బీ ఎల్ వో లత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయాలని భార్యా, భర్తల విన్నూత ప్రచారం

మంచిర్యాల, నవంబర్ 18, (మనం న్యూస్): రాజకీయాల్లో ఎంతైనా కష్టపడితే తప్ప పదవులు రావు. బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట శ్రీనివాస్ అయన సతీమణి తోట రజిత లు ప్రచారం రూపంలో కష్టపడుతూ వేరు వేరుగా ప్రచారం చేస్తున్నారు. శని వారం నాడు మంచిర్యాల నియోజక వర్గంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాల్టీ లలోని పలు వార్డులో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు 7వ వార్డ్‌లో, 9వ వార్డ్ శ్రీరాంపూర్ బస్ స్టాండ్, వాటర్ ట్యాంక్ ఏరియాలో బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట శ్రీనివాస్ గెల్పించుకోవాలని ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన వాదాన్ని బలంగా మంచిర్యాల లో వినిపించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థితోట శ్రీనివాస్ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు . ఇక అభ్యర్థి తోట శ్రీనివాస్ తనకు బి.సి.బిడ్డగా ఒక అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచారం చేసారు ఈ ప్రచారంలో పార్టీ రాష్ట్ర ఇ..సి మెంబర్ కాదసు రవీందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో బిజెపి ఇంటింటి ప్రచారం

శంకరపట్నం, నవంబర్ 18, (మనం న్యూస్): శంకరపట్నం మండలం రాజాపూర్‌లో బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్ గెలుపు కోసం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగులు అనీల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, దొంగల రాములు, మండల ఉపాధ్యక్షులు పెసరి అర్జున్, శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి, పల్లే శివారెడ్డి, గొల్లేపల్లి శ్రీనివాస్, బామండ్ల రవీందర్, విజేందర్, కాటం సమ్మిరెడ్డి, చెరుకు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ డైరెక్టర్

కొమురంభీంఆసిఫాబాద్, నవంబర్ 18, (మనం న్యూస్): ఆసిఫాబాద్ లోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో చదువుతున్న ఎనిమిది మంది ఖో ఖో క్రీడాకారులు ఇటీవల నవంబర్ 15 నుండి 17 వరకు మెదక్ జిల్లా తూప్రాన్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా నిలిచి అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన నలుగురు క్రీడాకారిణి (నందిని, సోనీ, సత్య శీల, నాగేశ్వరి)లను మరియు అత్యున్నతమైన టెక్నిక్స్ తో శిక్షణఇస్తున్న ఖోఖో శిక్షకులు తిరుమల్ని, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి, మరియు క్రీడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు మరియు ఏసీఎంవో పి. ఉద్ధవ్ ఏటీడీఓ క్షేత్రయ్య, జిసిడిఓ శకుంతల, పాఠశాల శిక్షకులు అరవింద్, విద్యాసాగర్ అథ్లెటిక్స్ కోశాధికారి లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

## కేటీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 18, (మనం న్యూస్): కేటీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని సింగిల్ విండో చైర్మన్ గుండారపుకృష్ణారెడ్డి అన్నారు. మండలంలో బీఆర్ ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఒక్కో రోజూ ఒక్కో ఊరు అంటూ అన్ని ఊర్లను ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. బీఆర్ ఎస్ మండల నాయకులు. ఇందులో భాగంగా గుండారపు కృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి ప్రతిరోజు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం కూడా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటేస్తే కరెంటు తిప్పలు తప్పవని,అదే బిజెపికి ఓటేస్తే ఢిల్లీకి గులాం గిరి చేయాల్సిందే అంటూ తెలిపారు. కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయని కృష్ణారెడ్డి ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్మెడ

వేములవాడ, నవంబర్ 18, (మనం న్యూస్): వేములవాడ అర్బన్ మండలంలో భారతీయ జనతా పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన ముఖ్య నాయకులు శనివారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ ల క్ష్మి నరసింహ రావు అధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సం దర్భంగా అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన బీజేపీ మండల అధికార ప్రతినిధి, గౌడ సంఘం అధ్యక్షుడు, వేములవాడ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతి వేణు గౌడ్, బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు గాలిపల్లి శ్రీకాంత్ గౌడ్, బత్తుల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగుల మనోహర్, ఎన్.ఆర్.ఐ పర్వతి రాములు, బీజేపీ సీని యర్ నాయకులు పచ్చిమట్ల మల్లేశం గౌడ్, కట్ట తిరుపతి గౌడ్‌లను బిఆ ర్ఎస్ అభ్యర్థి చల్మెడ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం వారు మా ట్లాడుతూ బిజేపిలో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే రాష్ట్ర,జిల్లా నేతలు పని చేస్తున్నారని ధ్వజమెత్తారు.పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడి పని చేసే తమలాంటి నాయకులను పక్కన పెట్టి తమ సేవలను గుర్తించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది తెలంగాణ ప్రభుత్వమని, వే ములవాడలో గెలిచేది చల్మెడ లక్ష్మి నరసింహ రావు అని అన్నారు.పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి సువర్ణ-స్వామి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నడిగొట్ల హరికృష్ణ, పచ్చిమట్ల మహేష్‌లతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కోసం బిజెపి లీగల్ సెల్ విస్తృత ప్రచారం

కరీంనగర్, నవంబర్ 18, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం కరీంనగర్ ని పలు ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. జరగబోయే ఎన్నికల్లో బండి సంజయ్ గెలుపు కోసం బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎంపీ బండి సంజయ్ కుమార్ వేలకోట్ల అభివృద్ధి పనులు చేపట్టారాని , ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేసే గొప్ప నాయకుడు బండి సంజయ్ కుమార్ అన్నారు.జరగబోయే ఎన్నికల్లో ధర్మ రక్షకుడు, కార్యసాధకుడు బండి సంజయ్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు, రౌడీ షీటర్లకు ఈ ఎన్నికల్లో ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మూడుసార్లు ఒక్కరికే కరీంనగర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఆయన, అనుచరుల దౌర్జన్యాలు అక్రమాలు మితిమీరిపోయాయన్నారు. అందుకే కరీంనగర్ ప్రజలంతా ఈ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గంగులను గెలిపించాలి

- బిఆర్ఎస్ నాయకురాలు పూరెళ్ళ సరోజ

కరీంనగర్, నవంబర్ 18, (మనం న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి గంగులకమలాకర్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ నాయకురాలుపూ రెళ్ళ సరోజ తెలిపారు.ఈ సంధర్భంగా ఆమె మా ట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 55వ డివిజన్ లో పూ రెళ్ళ సరోజ ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెడుతూ గంగుల చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.

# బిజేపి, బిఆర్ఎస్‌లు ఒక్కటేనని తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ మూడు ముక్కలవుతుంది
- సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి
- నా బలం బలగం మునుగోడు ప్రజలే

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 18, (మనం న్యూస్): మునుగోడు నియోజక వర్గంలో బిజేపి పార్టీకి వున్న 12వేల ఓటు బ్యాంకును 87వేలకు తీసుకేళ్లామాని అందుకు నా బలం బలగం మునుగోడు ప్రజలేనని మునుగోడు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రేస్ పార్టీ ర్యాలిలో అయనతో పాటు సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అయన సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు అభివృద్ధి చేందాలనే ముఖ్య ఉదేశంతోనే కాంగ్రేస్ పార్టీ రాజగోపాల్‌రెడ్డిని బలపరిచామని రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ విజయం చేకురే దిశగా గాలులు వీస్తున్నాయన్నారు. రాజగోపాల్‌రెడ్డి బిజేపి పార్టీ నిజస్వరూపాన్ని గుర్తించి బిజేపి, బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రేస్ పార్టీలోకి వచ్చారన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఏ నిర్ణయం తీసుకున్న సంచలనమేనని మునుగోడు ఎమ్మెల్యేగా వున్నప్పుడు రాజీనామా చేసి బిజేపిలకు వెళ్ళి పోటీ చేస్తున్నానంటే ఫామ్ హౌస్‌లో పండుకున్న కేసిఆర్ గడగడలాడిండన్నారు. మంద్యం కుంభకోణంలో కేసిఆర్ బిడ్డ కవితను కేంద్ర ప్రభుత్వం వదిలేస్తేనే ప్రజలందరు కాంగ్రేస్ వైపు చూసిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నన్ను మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడగోటడం కోసం కమ్యూనిస్టుల కాళ్లు పట్టుకొని నన్ను ఓడకొట్టిన తర్వాత కమ్యూనిష్టులను వదిలేశారన్నారు. కమ్యూనిష్టులను మోసం చేశారని గ్రహించిన కమ్యూనిష్టులు కేసిఆర్‌ను ఓడగోట్టేందుకు తనతో జతకట్టారన్నారు. తనకు వున్న పేరును చూసి ఎదుర్కోలేక నాకున్న మంచి పేరును చూసి ఓర్వలేక అమ్ముడు పోయారని ప్రచారం చేశారన్నారు. అమ్ముడు పోయిన రాజగోపాల్‌రెడ్డి బిజేపి, బీఆర్ఎస్ ఒకట్టైతేనే కాంగ్రేస్ పార్టీలోకి వచ్చారని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు మొఖం ఎక్కడ పెట్టుకుంటారన్నారు. మునుగోడు బీఆర్ఎస్ దుకాణం కాళీ అయిందన్నారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే టీఆర్ఎస్ ముడు ముక్కలవుతుందన్నారు. కాంగ్రేస్ పార్టీలో బిసి, ఎస్సీ, ఎస్టీలు ఎవ్వరైనా ముఖ్యమంత్రులు కావచ్చోన్నారు. బీఆర్ఎస్‌లో మాత్రం కేసిఆర్, కేటీఆర్, కేసిఆర్ మనవడు మాత్రమే ముఖ్యమంత్రులు అయితారని అన్నారు.సంవత్సరం కంటే ముందు చలమల్ల కృష్ణారెడ్డి ఎవ్వరికి తెలవదు కాని అయన గెలువకున్న నన్ను ఓడిస్తా అని ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న నిరుద్యోగులకు ఉద్యాగాలు రాలేదని, పేదలకు ఇండ్లు రాలేదని, పేదలకు కష్టాలు తప్ప ఇంకేమిలేవన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే మునుగోడు నియోజక వర్గాన్ని మరో సిరిసిల్ల, సిద్దిపేట కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తారన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడి పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానన్ని, ప్రతి పేద మహిళలకు రూ.2500, రూ.1200వున్న గ్యాస్ రూ.500, మహిళలందరికి ఆర్టీసి బస్సు ఉచితమని, పేదలకు గృహలకు ఉచిత కరంటు, రైతులకు రూ.2లక్షల రుణ మాఫి ఏక కాలంలో పూర్తి చేస్తామన్నారు.

## జగదీషన్నపై అభిమానం చాటిన టైలర్ అన్న

- అభివృద్ధి ప్రధాతకు బట్టలు కుట్టి కానుక ఇస్తానని పట్టుబడిన టైలర్ దేవేందర్‌చారి
- అభిమాని కోరికను కాదనేక కాన్వాయ్ దిగి కొలతలు ఇచ్చిన మంత్రి
- పట్టరాని ఆనందంలో మునిగి తెలిన టైలర్ దంపతులు

సూర్యాపేట, నవంబర్ 18, (మనం న్యూస్): సూర్యాపేటలో అభివృద్ధి పరుగులు పెట్టించి తమ జీవితాల్లో వెలుగులు నింపిన జగదీష్ అన్నకు మద్దతుగా సబ్బండ వర్గాలు ఏకమవుతున్నాయి. సూర్యాపేటలోని రామలింగేశ్వర థియేటర్ వద్ద ఓ టైలర్ అన్న చాటిన అభిమానమే దీనికి నిదర్శనం. తమ షాపు ముందు నుండి మంత్రి కాన్వాయ్ వెళ్లడానికి గమనించిన టైలర్ దేవేంద్రచారి పరుగున వెళ్లి కాన్వాయ్‌ను ఆపాడు. దేవేంద్రచారి రాకను గమనించిన మంత్రి వాహనం ఆపాల్సిందిగా సిబ్బందికి సూచించారు. మంత్రి వద్దకు చేరుకున్న దేవేంద్రచారి సూర్యాపేటలో మీరు చేసిన అభివృద్ధికి ఉడతా భక్తిగా మీరు సమ్మతిస్తే నాచేతులతో మీకు బట్టలు కుట్టి బహుమానంగా ఇస్తానని తన కోరికను మంత్రికి తెలిపారు. టైలర్ అన్న కోరికకు మొదట ఆశ్చర్చపోయిన మంత్రి, అతని కోరిక మేరకు కాన్వాయ్ దిగి టైలర్ దుకాణలంలోకి వెళ్లి కొలతలు ఇచ్చారు. మంత్రి రాకతో చెప్పనేని ఆనందంతో కొలతలు తీసుకున్న టైలర్ దేవేంద్రచారి తన కొరికను తీర్చిన మంత్రి జగదీష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముడోసారి మంత్రి జగదీష్‌రెడ్డి సాధించడం ఖాయమన్నారు. పట్టణ ప్రజలంతా జగదీష్ అన్నకు అండగా నిలబడి భారీ మెజార్టీతో మూడవ సారి గెలిపించాలని కోరారు.

## ఇంటికొక ఉద్యోగం ఎవరికిచ్చారో మంత్రి జగదీష్‌రెడ్డి చెప్పాలి

- 75కేసులు పెట్టి బయటికి రాకుండా చేయాలని చూశారు

పెన్‌పహాడ్, నవంబర్18, (మనం న్యూస్): ఇంటికోక ఉద్యోగం, నిరుద్యోగ భతి దళితబంధు ఇలాంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ అన్నారు. పెన్‌పహాడ్ మండలం ధర్మాపురం, మేగ్యా తండా, రత్, దుబ్బతండా గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. నేను గత 30 సంవత్సరాలుగా జనం మద్యలో ఉంటూ జనం కోసమే పని చేస్తున్నానని రానున్న రోజుల్లో కూడా జనం మద్యలోనే ఉండి జనం కోసం పని చేస్తానని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డబ్బులతో ఓట్లు కొనుగోలు చేయాలని చూస్తున్నారని అన్నారు. డబ్బులకు అమ్ముడు పోయే గుణం కాదని నిరూపించాల్సిన అవసరం వచ్చిందన్నా రు. ఆనంతరం పలు గ్రామాల నుంచి పార్టీలో చేరిన 100మంది కార్యక ర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాండ్ర మల్లయ్య, నకిరికంటి వెంకన్న, ఆవుల అంజయ్య, మాజీ ఎం పీటీసీ మట్టిపల్లి ఉమా, శ్రీనివాస్, అంజయ్య, రాజు సైదులు, వెంకన్న, శోభన్‌బాబు, శ్రీను, వెంకన్న, కిరణ్, రవి, రవి, బుచ్చిబాబు, శంకర్, ప్రసాద్, నాగు, వినోద్, సుధాకర్, వీరభద్రం, కురువ, నాగరాజు, సాయి, చరణ్, రమేష్, నాగు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎంతో కృషి

- మఠంపల్లి మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మఠంపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్ళీ తనను గెలిపిస్తాయని నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం అభివృద్ధికి, తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మఠంపల్లి మండల పరిధిలోని బక్కవంతలు గూడెం, చౌటపల్లి, కొత్తకాల్వపల్లి తండా, జమ్లాతండా, బడ్వతండా, బిల్యానాయక్‌తండా, కామంచికుంట తండా, చెన్నాయిపాలెం, వర్ధపురం, మంచ్యాతండా, తుమ్మలతండా, లాలితండా, ఔరేనికుంటతండా, సుల్తాన్‌పూర్ తండా, మట్టపల్లి, రామచంద్రాపురం తండా, భీమ్లాతండా, గుర్రంపొడు, కృష్ణాతండా, పెద్దవీడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివద్ధే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హమీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఇరుగు పిచ్చయ్యమాదిగ, బానోత్ జగన్ నాయక్, ముడావత్ పార్వతికొండానాయక్, ధరావత్ నవీన్‌నాయక్, ఇస్లావత్ బాలాజీనాయక్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరపై అసభ్య పదాలను వెనక్కి తీసుకోవాలి

- కడియం శ్రీహరిపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశా
- ఓడిపోతామనే భయంతోటే కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరాపైన అసభ్య పదజాలం
- ఏఐసిసి అధికార ప్రతినిధి డోలీ శర్మ

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 18, (మనం న్యూస్): స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గలో రానున్న శాసనసభ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి ఓటమి భయంతోటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరపై అసభ్యకరమైనటువంటి పదాలను వాడాడని వెంటనే వాటిని విరమించుకోవాలని ఇప్పటికే మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసామని అభ్యర్థత్వాన్ని రద్దు చేయాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డోలీ శర్మ తీవ్రంగా విమర్శించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెతో పాటు స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర, ఏఐసీసీ నాయకులు బిపిన్ ఒరియా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 3 న ఎన్నికల ఫలితాలలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఈ నియోజకవర్గంలో ఇందిర గెలవడం తధ్యమని ఇలాంటి తరుణంలో ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, శాసనమండలి సభ్యునిగా గత 30 సంవత్సరాల అనుభవం కలిగిన కడియం శ్రీహరి ఒక మహిళపైన ఓడిపోతామనే భయంతో నీచమైన మాటలు మాట్లాడుతున్నారని ఇది సరైన విధానం కాదంటూ వారు తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత దోపిడీ దొంగల ముఠా లిక్కర్ మాఫియా, ఈ రాష్ట్రంలో నయవంచన పాలన చేస్తున్నారని ప్రజలందరూ గుర్తించారని తప్పకుండా ఈ నియోజకవర్గంలో కడియం శ్రీహరిని రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబాన్ని తరిమి కొడతారని వారన్నారు. ఒక ఫ్రీడమ్ ఫైటర్ అయిన కూతుర్ని ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అంటూ వారన్నారు ఒక మహిళా శక్తి లాగా ఇందిరా ముందుకు వెళుతున్నదని రాష్ట్రంలో అనేక అనేక మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న పట్టించుకోని కేసీఆర్ ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శించలేదని లిక్కర్ మాఫియా చెప్పుకుంటున్న కవితను వారి కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి యువకులు మేధావులు నిరుద్యోగ యువకులు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాలలో తిరుగుతున్న సందర్భాలలో ఇందిరను హక్కున చేర్చుకొని మా ఓటు మీకే ఇస్తామంటూ చెబుతున్నారని ఇది తెలుసుకున్న కడియం శ్రీహరి నోరు జారడం సమంజసం కాదని వారన్నారు ఇటీవల పార్టీలో చేరిన జడ్పి టిసి మారపాక రవి ఎంపీటీసీ దయాకర్లపై కేసులు పెట్టి పోలీసు రాజ్యం ఏలుతున్నాడని గతంలో 400 మందిని ఎన్కౌంటర్లు చేస్తే అందులో 100 మంది దళితులు ఉన్నారని ఆ పాపాన్ని కడియం శ్రీహరి మూటగట్టుకున్నట్టు వారు తెలిపారు.మహిళలకు గ్యాస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500కు గ్యాస్ సిలిండరు ను, అందజేస్తారని కాళేశ్వరం ప్రాజెక్టుకు పేరుతో లక్షల కోట్లను దిగ మింగిన కేసీఆర్ కు మింగిన డబ్బులను ఎలా తగ్గించాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రుచి చూపిస్తామని ఆమె అన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం వంట గ్యాస్ పేరుతో ముందుకు వస్తున్నదని ఆ రాష్ట్రాలలో ఎందుకు వంట గ్యాస్‌ను తక్కువ ధరలకు ఇవ్వడం లేదంటూ విడిచిపడ్డారు ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు తరిమికొడతారని రానున్నది కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అని ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరలోనే ఉన్నాయంటూ ఆమె అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమతారావు, ఆనంద్, జడ్పిటిసి మారపాక రవి, మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చిరంజీవి, గుర్రం యాదగిరి, ఎంపీటీసీ దయాకర్, శ్రీరాములు, జ్యోతి రెడ్డి, కోరుకొప్పుల మహేందర్, ఏలియా, మల్లేశం తో పాటు వివిధ మండలాకు చెందిన పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు

## యాదవ అమర జవాన్ల చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 18, (మనం న్యూస్): చైనా సైనికులు భారతదేశంలో చొరబడడానికి చేసిన ప్రయత్నాలను ఎదురొడ్డి నిలిచి ప్రాణాలు కోల్పోయిన 114 మంది యాదవ అమర జవాన్ల చరిత్రను ఏ పాఠ్యపుస్తకాలలో చేర్చకపోవడం చాలా బాధాకరమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు బొల్లు రామ్ యాదవ్‌లు అన్నారు. శనివారం యాదవ అమర జవాన్లకు రంగధాంపల్లి అమరవీరుల విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1962 నవంబర్ 18న దేశ ప్రజలు దీపావళి జరుపుకుంటున్న వేళ ఐదువేల మంది చైనా సైనికులు దేశంలో చొరబడడానికి చేసిన పన్నాగాలను తిప్పికొట్టి 114 మంది యాదవ జవాన్లు అమరులయ్యారన్నారు. తమ వద్ద ఎలాంటి ఆయుధ సంపత్తి లేకపోయినా ప్రాణాలను లెక్కచేయకుండా ఎదురునిలిచి వారిని నిలువరించారన్నారు. అలాంటి వారి జీవిత చరిత్రను పాఠయపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల శ్యామ్ యాదవ్, తెల్జూరి శ్రీనివాస్ యాదవ్, రమేష్, సతీష్, నరేష్, అజయ్, ఎక్కలదేవి నర్సింలు, మామిళ్ల రాము, రాజబోయినపరశురాములు, బండ్లు తిరుపతి యాదవ్, ఆవుల ఆనంద్ యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైహోం పరిశ్రమలో స్వచ్ఛత వారోత్సవాలు

మేళ్ళచెర్వు, నవంబర్ 18, (మనంన్యూస్): మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ పరిధిలోని చౌటపల్లి, వేపలమాధారం మైన్స్‌లలో శనివారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్రప్రభుత్వ గనుల శాఖ ఆదేశాల మేరకు పరిశ్రమలో స్వచ్ఛత పక్షం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటామన్నారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు మైహోం పరిశ్రమ ఎల్లప్పుడు ముందుంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జీఎం. శ్రీనివాస్‌రావు, డీజీఎం. అప్పలరాజు, సూర్యనారాయణరాజు, మైన్స్ ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నిబంధనల మేరకే ఖర్చు చేయాలి

- నియోజవర్గ వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్

హుజూర్‌నగర్, నవంబర్ 18, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వారి ఖర్చుల వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేసి సంబంధిత అదికారులకు పంపాలని హుజూర్‌నగర్ నియోజవర్గ వ్యయ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ అన్నారు. శనివారం సీపీఎం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల నియామవళి మేరకు అభ్యర్థులు ఎంతమేర ఖర్చు చేయాలని నిబంధన ఉందని అంతకు మించకూడదని ప్రతి రోజు ఎంత ఖర్చు చేస్తున్నారు అనే విషయం రిజిస్టర్లో పొందుపర్చాలన్నారు. అదే విధంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎవరి పైనైనా క్రిమినల్ కేసులు ఉన్నట్లు అయితే వారు తప్పనిసరిగా టీవీ, పత్రికలలో మూడు సార్లు తమపై నమోదు అయిన కేసుల వివరాలు తెలుపుతూ ప్రకటన ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డివో జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, సిబ్బంది కృష్ణ పాల్గొన్నారు. ఈవీఎంలపై అవగాహణ... ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం పోటీ చేస్తున్న అభ్యర్థులు, అబ్జర్వర్ల సమక్షంలో 2వ సారి రాండమైజేషన్ నిర్వహించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు రాండమైజేషన్ ప్రక్రియలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ కౌశిగన్, తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డి, కలెక్టర్ హెచ్‌హెచ్‌పీ రఘు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరిగింది

పెన్‌పహాడ్, నవంబర్ 18, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో బీజేపీ ప్రచార యాత్రలో పాల్గొని సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి ఓటు వేస్తే రాష్ట్రంలో బీసిని ముఖ్యమంత్రి చేసి రాష్ట్రన్ని అభివృద్ధి పదంలో ముందుకు సాగిస్తామన్నారు. గ్రామాలలోనే కాదు పట్టణాలు, మున్సిపాలిటిలలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందన్నారు. జిల్లాలో తొమ్మి సంవత్సరాలు అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూంలు ఇచ్చినది లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిపాలనలో పేపర్ లీకులు లిక్కరు స్కామ్‌లు తప్ప జరిగింది ఏమిలేదన్నారు. కరోనా కష్ట కాలంలో కేంద్ర ప్రభుత్వం ఉచిత టీకాలు ఉచిత రేషన్ బియ్యం ఇచ్చి ఆదుకుందన్నారు. ఈసందర్భంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావుతో కల్సి ఆపార్టీ కార్యాలయంను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కట్కూరి కపిల్‌రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, చెన్ను రమణరెడ్డి, తూముల సాయి, ప్రసాద్, రంగినేని విజయ్‌కుమార్, బైరెడ్డి సంజీవరెడ్డి, లతీప్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యండీఆర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్, నవంబర్ 18, (మనం న్యూస్): పట్టణంలోని యండీఆర్ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 250మందికి పైగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా తమ అభినయాన్ని ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యండీఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు తమ భవిష్యత్తును ఇటువంటి సమయంలోనే నిర్ణయించుకోవాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో యండీఆర్ విద్యాసంస్థ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థి నీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పినపాక అభివృద్ధి ప్రధాతగా రేగా

- సాధారణ ఎన్నికల్లో రేగా గెలుపుకు ప్రజల రెడ్ కార్పెట్
- పులుసుబొంత ప్రాజెక్ట్‌తో సస్యశ్యామలం కానున్న 2 వేల ఎకరాలు
- రేగా మార్కు రాజకీయంతో ప్రత్యర్థుల గుండెల్లో భయం
- ఇచ్చిన హామీలు నెరవేర్చిన కృషివలుడు రేగా కాంతారావు

మణుగూరు, నవంబర్ 18 (మనం న్యూస్) : మారుమూల గిరిజన ప్రాంతమైన కరకగూడెం మండల పరిధిలోని ఓ చిన్నకు గ్రామంలో పుట్టి ఎన్నో ఏళ్ళుగా వివక్షతకు గురైన ఏజెన్సీప్రాంతాన్ని, ఆదివాసీల జీవితాలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి అడుగులు వేసాడు ఓ గిరిజన వ్యాయామ ఉపాధ్యాయుడు. అంచెలం చెలుగా ఎదుగుతూ ప్రజల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుని ఆదివాసీల అభివృద్ధికై పరితపిస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకుని ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిడిలకు గురయ్యాడు. మొక్కవోని ధైర్యంతో వాటిని సాధించే దిశగా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. ఆయన ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు. నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నడిపిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావును మరోసారి ఆశీర్వదిస్తే పినపాక సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ప్రజలు ఆశ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రేగా కాంతారావు అన్నారు. మనంతో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం కోసం రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, కెసిఆర్ కిట్టు, దళిత బంధు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందనారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టో పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షల మేరకు రూపొందించడం జరిగిందన్నారు. కేసిఆర్ బీమా పథకం చారిత్మత్మకమైన పథకం అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు భరోసా, అన్నపూర్ణ ద్వారా పేదలందరికీ సన్న బియ్యం, ఆరోగ్య రక్ష ద్వారా పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ దివ్యాంగులకు పింఛన్లు 4 వేల నుండి దశలవారీగా 6 వేలు, ఆసరా పెన్షన్ 2 వేల నుండి 5 వేల రూపాయలకు పెరుగుతుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. పినపాక. నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయలతో అన్నిరంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ళ ముందు కనపడుతున్నాయన్నారు.

### వంద పడకల ఆసుపత్రి నియోజకవర్గ ప్రజలకు ఒక వరం

పూర్తి ఏజెన్సీ గ్రామాలు రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు, అరకొరగా ఉండే ప్రభుత్వ వైద్య సేవలు ఏదైన ప్రమాదం జరిగితే ఎక్కడికి వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవాలో తెలియని అమాయక గిరిజనులు. వెరసి రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు, విషకీటకాల బారిన పడి సరైన సమయంలో శస్త్రచికిత్స, మెరుగైన వైద్యసేవలు అందక ఆత్మీయులను కోల్పోయేవారు. నిరుపేదలకు, ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు అందని ద్రాక్షగా మారిన ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు చేస్తున్న కృషి ఫలించింది. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురై పశువుల కొట్టంలా మారి సమస్యల వలయంలో చిక్కుకున్న 100 పడకల ఆస్పత్రి నేడు సకల హంగులు, వసతులు కల్పించుకుని నిత్యం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అన్ని వైద్య సేవలందిస్తున్నది. సాధారణ వైద్యానికి నోచుకోలేని పినపాక నియోజకవర్గ ప్రజలు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రధాన ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్యులు 24 గంటలు వైద్య సేవలందిస్తున్నారు. ఇటీవల వచ్చిన రూ.78 లక్షల విలువైన ఆపరేషన్ థియేటర్ సామగ్రి, ఫర్నిచర్ విడుదల కాగా, అది బిగించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. త్వరలో డయాలసిస్ అందుబాటులోకి రానుండటంతో ఏజన్సీ వాసులు, వివిధ కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి విసిగివేసారిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన సమయంలో వైద్య సేవలు అందక పరమపదించిన సంఘటనలు కోకొల్లలు. మరణించిన వారికి పోస్టుమార్టం చేయించాలన్నా బూర్గంపహాడ్, భద్రాచలం ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి నిలువు దోపిడీకి గురవుతున్న అమాయకుల, సరైన సమయంలో వైద్యం అందక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించారు.

### మణుగూరును పర్యాటకపరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

పినపాక నియోజకవర్గం మండల కేంద్రమైన మణుగూరును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రేగా కాంతారావు చర్యలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన వెంటనే సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ద్వారా వచ్చే రిటర్న్ వాటర్ వలన బోటింగ్ ఏర్పాటు చేయడం, ఇంకా మణుగూరు వెన్నెల జలపాతం ను 365 రోజులు నీరు ఉండే విధంగా బోర్ల ద్వారా వాటర్ రీసైక్లింగ్ చేయడం, రథం గుట్ట చుట్టూ రోడ్డు మార్గం ఏర్పాటు చేసి గుట్టపైన రిసార్ట్స్ ఏర్పాటు చేస్తూ గుట్టమీద ఉండి చూస్తే నలువైపులా అందంగా కనపడే విధంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొనడం గమనార్హం.

## కోరం కనకయ్య విజయానికి బంజారాల పూర్తి మద్దతు

గార్ల, నవంబర్ 18, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్యకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లు బంజారా సేవా సమితి వ్యవస్థాపక నాయకులు లాయర్ భూక్య హరినాయక్ మాజీ ఎంపిపిలు లాలు నాయక్ రూపాబాయిలు పేర్కొన్నారు. శనివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ లో మాజీ ఎంపీపీ బానోత్ అర్జున నాయక్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కృషి ద్వారా బంజారాలు రిజర్వేషన్లను పొంది ప్రయోజనాన్ని పొందామని సంవత్సరాలు దాటిన బిఆర్ఎస్ ప్రభుత్వం గార్ల- రాంపురం పాఖాల యేటిపై ప్రాణాలు కాపాడేందుకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించకపోవడం శోచనీయమన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన స్థానిక మండల కేంద్రంలో షెడ్యూల్ ట్రైబ్స్ బాలుర కోసం వసతి గృహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని , ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటలు ఎందుకు గుర్తించలేదని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తమకు అందించిన సేవలను గుర్తించి ఆ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయ సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సకల జనుల ఉద్యమాలను, తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిందని మాజీ ఎంపీపీ లాలు నాయక్ పేర్కొన్నారు. నీళ్లు నిధులు నియామకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినదని, ఉద్యోగ నియామకాల పేపర్లు లీకులు కావడంతో అభ్యర్థుల జీవితాలు అగమ్యా గోచరంగా మారాయని మాజీ ఎంపీపీ బానోత్ అర్జున ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బంజారా నాయకులు చిన్న బద్రు, చిలకబాబు, బూక్య రామ్ సింగ్, అజ్మీర గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పక్షపాతి : యర్రా.శ్రీకాంత్‌కి ఓటేసి గెలిపించండి

- సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపు
- ఒక అవకాశం ఇవ్వండి, కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా -సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్

ఖమ్మం, నవంబర్ 18, (మనం న్యూస్): కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా.శ్రీకాంత్ కి ఓటేసి గెలిపించాలని సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపునిచ్చారు.ఒక అవకాశం ఇవ్వండి, కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు.నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఎం నీ గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రి టౌన్‌లో సాయి కోల్ స్టోరేజ్ లో సీపీఎం త్రి టౌన్ కమిటీ అధ్వర్యంలో సీపీఎం త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకుసి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని,వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి, యర్రా.శ్రీకాంత్‌కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతు నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ, ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు, బండారు. రమేష్, తుడుం.ప్రవీణ్, త్రి టౌన్ నాయకులు వాజినేపల్లి. శ్రీనివాసరావు, బండారు.యాకయ్య, 35 వా డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి. వెంకట్రావు, బండారు.వీరబాబు,పత్తిపాక.నాగ సులోచన, మహమ్మద్.ఖాసిం, శీలం. వీరబాబు, షేక్.మస్తాన్, బి.చౌదరి,అలివేలు, భూక్య.సుభద్ర, రంగు.హనుమంతచారి, సోమవపూ సుధీర్, సారంగి.పాపారావు, చీకటిమల.శ్రీను, గబ్బెటి.పుల్లయ్య, వేల్పుల.నాగేశ్వరావు, కందుల.శ్రీధర్, పాశం.సత్యనారాయణ, నాయిని నరసింహారావు, హెచ్.పీరయ్య, మేకల.మల్లికార్జున్, పాశం.సైదమ్మ,షేక్.అమీనా,బండారు.సునీత,నల్లమాస.వీరస్వామి,అక్కెనప. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తురకగూడెం గ్రామంలో కందాల ప్రచారానికి ప్రజల నీరాజనం

కూసుమంచి, నవంబర్ 18, (మనం న్యూస్): గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారుఅని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్రెడ్డి అన్నారు ,రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.కావున ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరు బేబి, డిసిసిపి డైరెక్టర్ శేఖర్ ,ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ ,పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య , పాష ,ఆత్మ చైర్మన్ రామసాయం బాలకృష్ణారెడ్డి, కొమ్ము వెంకటేష్ , కొమ్ము అశోక్, కొమ్ము సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

- భద్రాచలం బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 18, (మనం న్యూస్): ఒక్క అవకాశంఇస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని కెసిఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ సందర్భంగా శాసన సభ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ పలువురు ఎన్నారైలు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ యుఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపుకు సహకరించాలని, భద్రాచల ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో సాధ్యమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు మద్దతు తెలిపిన ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు గెలవడం వల్లే భద్రాచలం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజలంతా వివేకంతో రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. భద్రాద్రి ఆలయం అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఆదివారం భద్రాచలం పట్టణంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా పలు కీలక విషయాలపై ప్రకటన చేయబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలో ఇంటింటికి తాగునీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని, అంతర్గత రహదారుల నిర్మాణం మొదలు అనేక మౌలిక వసతులు కల్పించిన కేసిఆర్ నాయకత్వం బీఆర్ఎస్ పార్టీ ఓటు వేసి మూడవ సారి కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరికెల్ల తిరుపతి, రమాకాంత్,రజనీకాంత్, నవాబు, రాజీవ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారంలో పలు కుటుంబాలను పరామర్శించిన పాయం

అశ్వాపురం, నవంబర్ 18, (మనం న్యూస్) : అశ్వాపురం మండలం జగ్గారంగ్రామంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన సోడే వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని మాజీ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పినపాక అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన బండగొర్ల రాములు, వేముల లక్ష్మి, బట్ట కవిత, సున్నం అనసూర్య, బోయిన చిన్న, తెల్లంసిరి, మదిమెట్ల కోటేశ్వరరావు, ఆకునూరి వెంకటేశ్వర్లు, మీసాల కౌసల్య, సోడే రత్తమ్మ, సోడే రమాదేవి, సోడే తిరుపతమ్మ, సోడే కాసులు,కొల్లిపక సరోజినీ ఇంకా పలు కుటుంబాలను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు అడిగితెలుసుకొని వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య పాల్గొన్నారు.

## గువ్వలగూడెంలో బీఆర్ఎస్ ఖతం

- సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ సహా 8 మంది వార్డు సభ్యులు కాంగ్రెస్లో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి

నేలకొండపల్లి, నవంబర్ 18, (మనం న్యూస్): గువ్వల గూడెం గ్రామంలో అధికార పార్టీ బీఆర్ఎస్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీ దాదాపు ఖతం అయ్యింది. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ .. శాఖమూరి రమేష్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీ సహా పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం రాత్రి గ్రామంలో జరిగిన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో ఎవరెవరు చేరారంటే..: గువ్వల గూడెం సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వంగూరి ఉష, ఉప సర్పంచ్ కందూరి వెంకటేశ్వర్లు, ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ రావెళ్ల కిషన్, బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు లిక్కి వీరబాబు, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వార్డు సభ్యులు ఉప్పాల సీతారామమ్మ, అంగడాల లక్ష్మి, షేక్ ఖాసీం, భువనగిరి చంద్రకళ, పాలడుగు రామయ్య, నాగమణి, రమణ , తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్లో చేరారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో చేరడం శుభసూచకమని, మీ శీనన్న భారీ మెజారిటీ కళ్ళ ముందు కనబడుతోందని ఆనందం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలనలో అక్రమ కేసులతో ఇంతకాలం ఇబ్బంది పడ్డారని, శీనన్న వచ్చాక అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జ రమ్య, నాయకులు డీఎస్ఆర్, నెల్లూరి భద్రయ్య, బొందయ్య, మామిడి వెంకన్న, అంజని, నరసింహారావులు, బచ్చలరకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి

- మా కుటుంబం కంటే పాలేరు ప్రజలంటే నా తండ్రికి ప్రేమ ఎక్కువ
- ఎన్నికల ప్రచారంలో కందాళ దీప్తి

కూసుమంచి, నవంబర్ 18, (మనం న్యూస్): బిఆర్ఎస్ తో తండాల అభివృద్ధి సాధ్యమని కందాళ దీప్తి పేర్కొన్నారు. కూసుమంచి మండలం పురియా తండా, బోడియా తండా, బండ మీద తండా గ్రామాల్లో కందాళ ఉపేందర్ రెడ్డి కుమార్తె కందాల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మా కుటుంబం కంటే పాలేరు ప్రజలను ఎక్కువగా నాన్న పట్టించుకుంటారని తెలిపారు. పాలేరు ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని, ప్రతి సామాన్యుడి నుండి ఫోన్ వచ్చిన వెంటనే ఆ ఫోను కాలుకు స్పందించి వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న ఒక గొప్ప మహోన్నత వ్యక్తి అని అన్నారు, అలాంటి వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుండి పాలేరు ప్రజలకు సేవ చేస్తున్నారని, మరిన్ని సేవలు అందించడం కోసం రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి, జెడ్పిటిసి ఇంటూరు బేబీ, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, అసిఫ్ పాషా, చాట్ల పరశురాం, ఆతపాల్గొన్నారు. బాలకృష్ణ రెడ్డి, రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి నలుగురు వార్డ్ మెంబర్లు రాజీనామా

ఆళ్లపల్లి, నవంబర్ 18 (మనం న్యూస్): గత ఐదు సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీతో నడుస్తూ పార్టీలో ఉంటున్న సరైన గుర్తింపు దక్కట్లేదని నలుగురు వార్డ్ మెంబర్లు సహా పలువురు బిఆర్ఎస్ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. మర్కోడ్ ఉపసర్పంచ్ కుర్రకమల తనతో పాటు సుద్దరేవు గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు పాల్వంచ అన్నపూర్ణ, 3వ వార్డు సభ్యులు వగలబోయిన సతీష్, 10వ వార్డు పడిగ రామారావుతో సహా పార్టీ నాయకులు యాసరపు కృష్ణబాబు, కుర్ర ఎల్ల గౌడ్, బూరుగడ్డ గోవర్ధన్, పగలబోయిన లాలు బాబు, తాళ్లపల్లి రంజిత్, గీత తదితరులు పార్టీకి రాజీనామా చేయడం జరిగింది.

# రోహిత్ శర్మ విధ్వంసానికి కోహ్లీనే కారణం!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ సారథి విరాట్ కోహ్లీలపై దిగ్గజ పేసర్ ఆశిష్ నెహ్రా ప్రశంసల జల్లు కురిపించాడు. వన్డే ప్రపంచకప్ 2023లో ఈ ఇద్దరూ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నారని కొనియాడాడు. ఈ ఇద్దరి సక్సెస్కు కారణం వారి మధ్య ఉన్న సమన్వయమేనని తెలిపాడు. జట్టు విజయం కోసం ఇద్దరూ కలిసి ఆడుతున్నారని, ఒకరు ధాటిగా ఆడితే మరొకరు పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేస్తున్నారని ప్రశంసించాడు. విరాట్ కోహ్లీ ఉన్నాడనే భరోసాతోనే రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్తో ఆడుతున్నాడని నెహ్రా అభిప్రాయపడ్డాడు. అదే విధంగా కోహ్లీ మంచి టైమింగ్తో బ్యాటింగ్ చేయడానికి రోహిత్ శర్మనే కారణమన్నాడు. రోహిత్ శర్మ అందించే శుభారంభాలతో ఎలాంటి ఒత్తిడి లేకుండా విరాట్ కోహ్లీ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తున్నాడని వివరించాడు. వన్డే ప్రంచకప్ 2023 ఫైనల్ నేపథ్యంలో ఓ వెబ్సైట్స్తో మాట్లాడిన ఆశిష్ నెహ్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ ఉన్నాడనే భరోసాతోనే రోహిత్ శర్మ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తూ వేగంగా పరుగులు చేస్తున్నాడు. కోహ్లీ టైమింగ్తో బ్యాటింగ్ చేయడానికి రోహిత్ శర్మనే కారణం. ఈ ఇద్దరూ నాణానికి రెండు వైపుల వంటి వారు. జట్టు విజయం కోసం కలిసి ఆడాలనే తపన వీరిలో బలంగా కనిపిస్తోంది.'అని ఆశీష్ నెహ్రా విశ్లేషించాడు. వన్డే ప్రపంచకప్ 2023లో రోహిత్ శర్మ అదిరిపోయే ఆరంభాలను అందిస్తున్నాడు. తొలి ఓవర్ నుంచే ప్రత్యర్థి బౌలర్లపై అటాకింగ్ చేస్తున్నాడు. తనకే సాధ్యమైన ట్రేడ్ మార్క్ షాట్స్తో పవర్ ప్లేలోనే భారీ పరుగులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అతను వ్యక్తిగత రికార్డులను కూడా లెక్క చేయడం లేదు. హాఫ్ సెంచరీ ముంగిట ఔటవుతున్నా.. డోంట్ కేర్ అన్నట్లు బ్యాటింగ్ను కొనసాగిస్తున్నాడు. ఈ టోర్నీలో రోహిత్ (0, 131, 86, 48, 46, 87, 40, 61, 47) 10 మ్యాచ్లో 546 పరుగులు చేశాడు. సున్నాతో మొదలుపెట్టిన రోహిత్.. నాలుగు హాఫ్ సెంచరీలు, రెండు శతకాలను చేసుకునే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 10 మ్యాచ్లో 711 రన్స్ చేశాడు. ఇందులో 3 సెంచరీలతో పాటు 5 హాఫ్ సెంచరీలున్నాయి. టీమ్మేనేజ్మెంట్ ఇచ్చిన రోల్ను పోషిస్తూ.. కోహ్లీ జట్టు ఇన్నింగ్స్ను నిలబెడుతున్నాడు. పరిస్థితులకు తగ్గట్లు బ్యాటింగ్ చేస్తూ భారత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

## వ్యూహాత్మక మార్పు.. భారత్తో ఫైనల్ ఆడే ఆస్ట్రేలియా తుది జట్టు ఇదే!

వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ సమరానికి సమయం ఆసన్నమైంది. మరి కొద్ది గంటల్లో ఈ మెగా ఫైనల్కు తెరలేవనుంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగే టైటిల్ ఫైట్లో ఆతిథ్య భారత్, ఆస్ట్రేలియా జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన రోహిత్ సేన అదే జోరులో ఆసీస్ను ఓడించి టైటిల్ అందుకోవాలని భావిస్తోంది. మరోవైపు తొలి రెండు పరాజయాల తర్వాత అనూహ్యంగా పుంజుకొని వరుసగా 8 విజయాలతో ఫైనల్కు దూసుకొచ్చిన ఆసీస్.. భారత్ను మట్టికరిపించి ఆరోసారి టైటిల్ ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. ఇరు జట్లు ఫామ్, బల బలాల పరంగా సూపర్ ఫామ్లో ఉన్నాయి. సొంతగడ్డపై సొంత అభిమానుల మధ్య ఈ మ్యాచ్ జరగ నుండటం భారత్కు కలిసొచ్చే అంశం కాగా.. మెగా టోర్నీలో భారత్పై మెరుగైన రికార్డు ఉండటం ఆసీస్కు కలిసిరానుంది. ఇప్పటికే ఇరు జట్లు ఈ మ్యాచ్ కోసం అన్ని విధాలుగా సిద్ధమయ్యాయి.

ఫైనల్ మ్యాచ్లో ఆస్ట్రేలియా తుది జట్టులో వ్యూహాత్మక మార్పు చేసే అవకాశం ఉంది. మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ను తప్పించి అతని స్థానంలో పేస్ ఆల్రౌండర్ మార్కస్ స్టోయినీస్ తీసుకునే అవకాశం ఉంది. మార్నస్ లబుషేన్ స్పిన్ బౌలింగును ఆడలేకపోవడం.. సౌతాఫ్రికాతో సెమీస్ మ్యాచ్లో విఫలమైన నేపథ్యంలో అతనిపై వేటు వేసేందుకు ఆసీస్ మేనేజ్మెంట్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు మార్కస్ స్టోయినీస్కు భారత కండిషన్స్పై అవగాహన ఉండటం.. ఆసీస్కు ఎక్స్ట్రా పేస్ బౌలింగ్ ఆప్షన్ లభించనుండటం అతనికి కలిసొచ్చే అంశాలు. ముఖ్యంగా భారత పిచ్లకు తగ్గట్లు స్లో బాల్స్, కట్టర్స్ వేయడంలో స్టోయినీస్ దిట్ట. బ్యాటింగ్లో విధ్వంసకరంగా ఆడగలడు.

ఐపీఎల్ ఆడిన అనుభవం ఉండటం కూడా అతనికి అడ్వాంటేజ్. ఈ ఒక్క మార్పు తప్పా తుది జట్టులో ఎలాంటి మార్పులు చోటు చేసుకోకపోవచ్చు. ఓపెనర్లుగా డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్ బరిలోకి దిగనుండగా.. మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్, గ్లేన్ మ్యాక్స్వెల్, జోష్ ఇంగ్లీష్ మిడిలార్డర్ బాధ్యతలు పంచుకోనున్నారు. లోయరార్డర్లో స్టోయినీస్, స్టార్క్, ప్యాట్ కమిన్స్ ఆడనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్గా ఆడమ్ జంపా బరిలోకి దిగనుండగా.. ప్రధాన పేసర్గా జోష్ హజెల్ వుడ్ ఆడనున్నాడు. ఆస్ట్రేలియా తుది జట్టు(అంచనా): డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్, గ్లేన్ మ్యాక్స్వెల్, జోష్ ఇంగ్లీస్(కీపర్), మార్కస్ స్టోయినీస్, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, ఆడమ్ జంపా, జోష్ హజెల్ వుడ్

## రాజకీయ నాయకుడిగా మారిన హీరో నాని..

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం హాయ్ నాన్న. నాని 30గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నాడు. టాలీవుడ్ భామ, సీతారామం ఫేం మృణాళ్ ఠాకూర్ ఈ హీరోయిన్గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్తో పాటు ఫస్ట్ సింగిల్, సెకండ్ సింగిల్లను లాంచ్ చేయగా.. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమా డిసెంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ వేగం పెంచింది. అయితే తెలంగాణలో ఎన్నికల ఫీవర్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చిత్రబృందం ప్రమోషన్సును వింతగా ప్లాన్ చేసింది. ఈ సినిమా నుంచి రాజకీయ నాయకుడి గెటప్లో ఉన్న నాని పోస్టర్ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్కు ఇది ఎన్నికల సీజన్. ఇందులో మనం ఎందుకు జాయిన్ కాకూడదు.. డిసెంబర్ 7న మీ ప్రేమను మాకు ఇవ్వాలి. మీ ఓటు మాకే వేయాలి. ఇట్లు.. మీ 'హాయ్ నాన్న' పార్టీ ప్రెసిడెంట్ విరాజ్' అని క్యాప్షన్ ఇచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

## విజయ్-రష్మికల రిలేషన్పై బాలయ్య జోకులు

రష్మిక మందన, విజయ్ దేవరకొండ మధ్య ఉన్న రిలేషన్ ఏమిటనేది ఎవరికీ తెలియదు. వీరిద్దరూ కలిసి కొన్ని సినిమాల్లో నటించడంతో వీరిద్దరి మధ్య ప్రేమ ఉందని ప్రచారం అయితే జరిగింది. ఆ తర్వాత దాని వారి ఖండించారు. అయితే ఈ మధ్య కాలంలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలలో బ్యాగ్రౌండ్ ఒకలాగే కనిపిస్తూ ఉండటంతో వారు ఒకచోట ఉంటున్నారని కూడా ప్రచారం చేస్తున్నారు కొంతమంది. ఆసక్తికరమైన విషయం ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విజయ్ దేవరకొండ రష్మిక మందన రిలేషన్ గురించి జోకులు వేయడం హాట్ టాపిక్ అవుతుంది. బాలకృష్ణ హోస్ట్ గా వ్యవహరిస్తున్న అన్స్టాపుల్ విత్ ఎన్బికె మూడవ సీజన్ రెండవ ఎపిసోడ్లో యానిమల్ టీం అతిథులుగా హాజరయ్యారు.

ఈ క్రమంలోనే రష్మికచేత విజయ్ దేవరకొండకు ఒక ఫోన్ చేయించాడు బాలకృష్ణ. దానికి సంబంధించిన ఒక ప్రోమో రిలీజ్ చేయగా ఆ ప్రోమో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతుంది. అర్జున్ రెడ్డి పోస్టర్తో పాటు యానిమల్ పోస్టర్ వేస్తే ఇందులో ఎవరు బెటర్ హీరో అని చెప్పమని రష్మీకని అడిగితే రష్మిక చెప్పలేక సిగ్గు పడుతున్నట్లుగా ప్రోమోలో చూపించారు. రష్మిక విజయ్తో ఫోన్ మాట్లాడుతుండగా అన్నమయ్య బాలకృష్ణ స్పీకర్ పెట్టించి ఈ టెర్రస్ పార్టీలు ఏంటి గురు అని అడగటం ఆ తర్వాత ఐలవ్ రష్మిక అని విజయ్ దేవరకొండకు చెప్పడం హాట్ టాపిక్ అవుతుంది.. టి-సిరీస్, సినీ1 స్టూడియోస్ మరియు భద్రకాళి పిక్చర్స్ సంయుక్త నిర్మాణంలో సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా డిసెంబర్ 1, 2023న విడుదల కానుంది.

మనం సినిమా
manamcinema

లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ కొత్త సినిమాలని ప్రేక్షకులకు అందివ్వడంలో మొదటి వరుసలో ఉంటారని తెలిసిందే. సినిమా చూపిస్త మావ, మేము వయసుకు వచ్చాం, హుషారు లాంటి యూత్ ఫుల్ ఎంటర్టెయినర్ సినిమాలను నిర్మించిన బెక్కెం వేణుగోపాల్ నూతన దర్శకుడు ప్రణవ స్వరూప్ చెప్పిన కథ నచ్చడంతో రియా జియా ప్రొడక్షన్స్ అనే కొత్త బ్యానర్ తో కలసి ఒక రొమాంటిక్ థ్రిల్లర్ని నిర్మిస్తున్నారు. అందరికీ సుపరిచితుడు, సింగర్ గీతామాధురి భర్త అయిన నందు హీరోగా నటించిన ఈ సినిమాలో ఉయ్యాల జంపాల సినిమాతో తెలుగు తెరకు పరిచయమై సినిమా చూపిస్త మావ లాంటి చిత్రాలతో తన నటనతో తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందిన అవికా గోర్ హీరోయిన్గా నటిస్తున్నారు. ఎంతో మంది కొత్త దర్శకులని పరిచయం చేసిన బెక్కెం వేణుగోపాల్ ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకి ప్రణవ స్వరూప్ అనే నూతన దర్శకుడిని పరిచయం చేస్తున్నారు. ఈ కథ గురించి బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ కథ విభిన్నమైన పాత్రలతో ఆద్యంతం ప్రేక్షకులని కట్టిపడేసేలా ఉంటుందని చెప్పుకొచ్చారు, శనివారం టైటిల్ లాంచ్ జరగగా సినిమాకి అగ్లీ స్టోరీ అని టైటిల్ని నిర్ణయించారు. 2024 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకి తీసుకొస్తాం అని ఈ సందర్భంగా మీడియాకి తెలిపారు. శ్రీసాయికుమార్ దారా డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా వ్యవరిస్తున్న ఈ సినిమాకి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. భాస్కరబట్ల, వరికుప్పల యాదగిరి, కడలి ఈ సినిమాకు లిరిక్స్ అందించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.